# మేకార్తి దినపత్రిక

PRGI NO: TGTEL/25/A2356

శుక్రవారం 28-11-2025 | పేజీలు : 8 | వెల రు : 4/- | సంపుటి : 1 సంచిక : 87 | WWW.MEKARTHI DINAPATRIKA.COM



జర్నలిస్టులకు ఆహ్వానం

నూతనంగా ప్రారంభించిన మేకార్తి దినపత్రిక పత్రికలో

అన్ని జిల్లాలలో స్టాఫర్లుగా,మండలాల్లో విలేకర్లుగా పనిచేయుటకు

జర్నలిస్టులు కావలెను

సంప్రదించాల్సిన నెంబర్స్

9014726022,6302041083


## లాభాల్లో స్టాక్ మార్కెట్‌లు



● 1022 పాయింట్లు లాభపడిన సెన్సెక్స్, 320 పాయింట్లు పెరిగిన నిఫ్టీ ● తొలిసారిగా 26,200 స్థాయిని దాటిన నిఫ్టీ ● గ్లోబల్ ర్యాలీ, దేశీయ పెట్టుబడులే కారణమంటున్న నిపుణులు

## ఇమ్రాన్ ఖాన్ జైల్లో మృతి?



● సామాజిక మాధ్యమాలలో వార్తా కథనాలు ● తమకు చూపించాలంటూ మద్దతుదారుల ఆందోళనలు ● కుటుంబ సభ్యులు సైతం కలవడానికి అనుమతి ఇవ్వాలని డిమాండ్

## ఎరోస్పేస్, ఏవియేషన్

# హబ్‌గా హైదరాబాద్

● వర్చువల్‌గా ప్రారంభించిన ప్రధాని నరేంద్ర మోడీ ● యువతను తీర్చిదిద్దడానికి నైపుణ్యశిక్షణ కేంద్రాలు ఏర్పాటు చేశాం ● సాఫ్రాన్ సంస్థకు సహకారం అందిస్తాం ● హైదరాబాద్‌లో సాఫ్రాన్ ఎయిర్ క్రాఫ్ట్ ఇంజిన్ సర్వీసెస్ ఫెసిలిటీ ప్రారంభోత్సవంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



హైదరాబాద్‌లో విమానయాన రంగానికి సంబంధించి మరో కీలక ముందడుగు పడింది. శంషాబాద్‌లోని జీఎంఆర్ ఏరో పార్క్‌లో ఫ్రెంచ్ దిగ్గజ సంస్థకు చెందిన సాఫ్రాన్ ఎయిర్‌క్రాఫ్ట్ ఇంజిన్ సర్వీసెస్ ఇండియా ఫెసిలిటీని ప్రధాని నరేంద్ర మోదీ వర్చువల్‌గా ప్రారంభించగా, ఈ కార్యక్రమానికి తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగాను, ఐటీ మంత్రి శ్రీధర్‌బాబు, ఏపీకి చెందిన కేంద్ర మంత్రి గాను అతిథులగాను బుధవారం ఉదయం హాజరయ్యారు. భారత ఏవియేషన్ రంగంలో ఇదో కీలక మలుపన్న మోదీ, సాఫ్రాన్ సంస్థకు కేంద్రం సహాయ సహకారాలు అందిస్తుందని ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.

## అతిపెద్ద రాజ్యాంగం

# భారతదేశానిది

● తెలుగు సహా.. 9 భాషల్లో రాజ్యాంగం ● తెలుగు, మరాఠీ, నేపాలి, పంజాబ్, బోడో, కాశ్మీరి, ఒడియా, అస్సామీ, మలయాళం భాషల్లో



తెలుగు రాష్ట్రాల ప్రజలకు గుడ్న్యూస్ వచ్చింది. ఇప్పుడు రాజ్యాంగాన్ని ప్రతి ఒక్కరు సులువుగా అర్థం చేసుకునే రోజు వచ్చింది. తాజాగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము రాజ్యాంగాన్ని తొమ్మిది భాషలలో డిజిటల్గా విడుదల చేశారు. తెలుగు భాష సహా.. మరాఠీ, నేపాలీ, పంజాబీ, బోడో, కశ్మీరీ, ఒడియా, అస్సామీ, మలయాళంలో రాజ్యాంగాన్ని అనువాదించారు. బుధవారం మొత్తం దేశం రాజ్యాంగ నిర్మాతలకు గౌరవం ఇచ్చే రోజు అని రాష్ట్రపతి పేర్కొన్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద రాజ్యాంగం భారతదేశానిది. ఇందులో 26 భాగాలు, 12 షెడ్యూళ్లు 448 అధికకరణలు ఉన్నాయి.

## 2 కోట్ల మంది ఆధార్ నెంబర్లు తొలగింపు

● కేంద్రం సంచలన నిర్ణయం ● దాదాపు మరణించిన వ్యక్తుల ఆధార్ నెంబర్లను తొలగించినట్టు వివరణ ● వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన డేటా ప్రకారం తొలగింపు ప్రక్రియ

## కాంగ్రెస్ ప్రభుత్వం పెద్ద పవర్‌స్కామ్‌కు తెరలేపింది



కాంగ్రెస్ ప్రభుత్వం దాదాపు రూ.50వేల కోట్ల పవర్‌స్కామ్‌కు తెరలేపిందని మాజీ మంత్రి హరీశ్‌రావు ఆరోపించారు. హైదరాబాద్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ఇందులో పవర్ ప్లాంట్ల ఏర్పాటుతో 30, 40శాతం కమీషన్లు తీసుకునేందుకు యత్నిస్తున్నారని విమర్శించారు. "రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ఏం చేసినా ఒక మిషన్ ఉంటుంది.. ఆ మిషనే కమీషన్. కమీషన్లు ఎలా కొల్లగొట్టాలి అని మాత్రమే ఆయన ప్రభుత్వం ఆలోచిస్తోంది. వాటాల పంపిణీ విషయంలో మంత్రులు ఘర్షణ పడుతున్నారు. మంత్రుల కుటుంబ సభ్యులే బయటకు వచ్చి వాటాల అంశంపై చెబుతున్నారు. రాష్ట్రాన్ని అరాచకాలకు కేంద్రంగా కాంగ్రెస్ ప్రభుత్వం మారుస్తోంది. కొత్తగా పాల్వంచ, రామగుండం, మక్తల్‌లో 2,400 మెగావాట్ల విద్యుత్ ప్లాంట్లు ఏర్పాటు చేయడానికి రూ.50వేల కోట్లు అవసరం. ఇందులో రాష్ట్ర ప్రభుత్వం వాటా రూ.10వేల కోట్లు చెల్లించాలి.

## తెలంగాణ రైజింగ్ సమ్మిట్‌కు

# ప్రధానిని ఆహ్వానించండి

● దేశ విదేశాల వ్యాపార వేత్తలు, ప్రముఖులను పిలవండి ● అధికారులతో సమీక్షలో సీఎం రేవంత్ రెడ్డి ● పాల్గొన్న మంత్రులు శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, సీఎం సలహాదారు వేంనరేందర్ రెడ్డి



తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్-2025 ప్రారంభోత్సవ కార్యక్రమానికి ప్రధానమంత్రి మోదీతో పాటు వివిధ శాఖలకు చెందిన కేంద్ర మంత్రులను ఆహ్వానించాలని సీఎం రేవంత్ రెడ్డి అదికారులను ఆదేశించారు. దేశ, విదేశాలకు చెందిన వ్యాపారవేత్తలు, ప్రముఖులను సమ్మిట్ కు ఆహ్వానించేందుకు ముందుగానే జాబితాను సిద్ధం చేయాలని అయన సూచించారు. ఆహ్వానితులకు అనుగుణంగా ఎక్కడా లోటు లేకుండా తగిన ఏర్పాట్లు చేయాలన్నారు.

## మెదక్ పార్లమెంట్ ముఖచిత్రం

# అభివృద్ధి అంతంతే





మెదక్ పార్లమెంట్ పరిధిలో అభివృద్ధి కార్యక్రమాలు విశేషంగా సాగుతున్నాయి. రఘునందన్ రావు ఎంపీగా బాధ్యతలు చేపట్టినప్పటి నుండి ప్రతి నియోజకవర్గంలో ప్రజా సమస్యలను గుర్తించి పరిష్కరించేందుకు కృషి చేస్తున్నారు.రోడ్లు, తాగునీరు, విద్యుత్, విద్య, వైద్య సేవలు, వ్యవసాయ అభివృద్ధి వంటి రంగాల్లో అనేక ప్రాజెక్టులను ముందుకు తెచ్చి, ప్రజల విశ్వాసాన్ని గెలుచుకున్నారు. మెదక్ పార్లమెంట్ పరిధిలోని ప్రతి మండలంలో ఆయన ప్రజలతో మమేకమై వారి సమస్యలను తెలుసుకుంటూ అభివృద్ధి పథకాలకు రూపకల్పన చేశారు.రఘునందన్ రావు దృష్టి.....ప్రతి గ్రామానికి రహదారి సౌకర్యం,తాగునీరు, విద్యుత్ సమస్యల పరిష్కారం,రైతుల కోసం సాగునీటి ప్రాజెక్టుల విస్తరణ,ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి, యువతకు ఉద్యోగావకాశాల కల్పన,మహిళల స్వయంసహాయ సంఘాలకు ప్రోత్సాహం,ప్రజల అభిప్రాయం ప్రకారం, రఘునందన్ రావు నాయకత్వం వలన మెదక్ పార్లమెంట్ అభివృద్ధి దిశగా పయనిస్తోంది.

## బీసీలకు మంత్రి కోమటిరెడ్డి

# మోకాలడ్డు

● బీసీలకు పదవి అడ్డుకోవడంపై సర్వత్రా నిరసన ● బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని హామీ ఇచ్చి, పార్టీ పదవులు ఇస్తే అడ్డుకోవడమా ● ఆగ్రహం వ్యక్తం చేస్తున్న బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీల నేతలు ● బీసీ నేతను అడ్డుకుంటున్న రెడ్డి మంత్రి ● ఏఐసీసీ, సీఎం, టీపీసీసీ అధ్యక్షులకు లేఖ రాసిన మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి



తెలంగాణ రాష్ట్రంలో ఒకవైపు బీసీ ఉద్యమం ఉధతంగా జరుగుతున్న పరిస్థితుల్లో అధికార కాంగ్రెస్ పార్టీకి చెందిన మంత్రి బీసీ నేతకు పదవి ఇవ్వడాన్ని నిరసిస్తున్నారు. ఇటీవల కాంగ్రెస్ పార్టీ అధిష్టానం తెలంగాణ డిసిసి అధ్యక్ష పదవులను ప్రకటించింది. ఇందులో భాగంగా నల్గొండ డిసిసి అధ్యక్షునిగా బీసీ పద్మశాలి సామాజిక వర్గానికి చెందిన ఉస్మానియా యూనివర్సిటీ ఉద్యమకారుడు పున్న కైలాష్ నేతను నియమించారు.

## తెలంగాణ వన్యప్రాణి సంరక్షణలో

# కొత్త అధ్యాయం

● ప్రయోగాత్మకంగా టెక్నాలజీతో వైల్డ్ సేఫ్టీ ● దేశానికే ఆదర్శంగా నిలుస్తున్న తెలంగాణ అటవీ శాఖ చర్యలు ● అడవులు, అడవుల్లో వన్యప్రాణులను సంరక్షించడమే మా జెండా... ఎజెండా ● రాష్ట్ర అటవీ శాఖ మంత్రి కొండా సురేఖ

రాష్ట్రంలో పులుల సంరక్షణలో తెలంగాణ మరో ముందడుగు వేసింది. రాష్ట్ర అటవీ శాఖ మంత్రి కొండా సురేఖ నాయకత్వంలో హైదరాబాద్ అరణ్యభవన్‌లో స్టేట్-లెవల్ టైగర్ ప్రొటెక్షన్ అండ్ మానిటరింగ్ సెల్‌ను ప్రారంభించింది. ఈ చర్య పులలను పరిరక్షించేందుకు పెద్ద ఎత్తున ఉపయోగపడనుంది. దాంతోపాటు, పులులు, మనుషుల మధ్య సంఘర్షణను కూడా తగ్గించనుంది.



## యూరియా నిల్వలు

# అందుబాటులో ఉంచాలి

● పత్తి కొనుగోళ్లు, యూరియా సరఫరాపై మంత్రి తుమ్మల సమీక్ష ● గత సంవత్సరం జొన్న నిల్వలు, శాటిలైట్ మ్యాపింగ్‌పై చర్చ ● పత్తి కొనుగోళ్ళలో రైతులను వేగవంతం చేయాలని అధికారులకు సూచన



గత రబీ సీజన్‌లో మార్క్ ఫెడ్ ద్వారా కొనుగోలు చేసిన జొన్నలను ఎక్కువకాలం నిల్వ చేయకుండా, మంచి ధర వచ్చిన వెంటనే వాటిని తరలించాలని అధికారులను మంత్రి తుమ్మల నాగేశ్వర రావు ఆదేశించారు. తద్వారా ఖాళీ అయిన గోదాములను రైతులకు ఇతర ఉత్పత్తుల నిల్వల కోసం ఉపయోగించాలని అన్నారు. బుధవారం రోజు సెక్రటేరియట్ లో వ్యవసాయశాఖ సెక్రటరి మరియు డైరెక్టర్ తో పలు అంశాలపై మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సమీక్ష సమావేశం నిర్వహించారు.

# ఆధునిక భారతదేశ సామాజిక విప్లవ ధ్రువ తారా

**– మహాత్మా జ్యోతిరావు పూలే**



**మేకార్తి దినపత్రిక నవంబర్ 27 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.**

మానవ అభివృద్ధి పరిణామ క్రమంలో పురాతనం నుండి అనేక విప్లవాత్మక మార్పులు జరిగాయి. రాజుల కాలం నుండి నేటి ప్రజా ప్రభుత్వాల వరకు ప్రజల సంక్షేమం కోసం అనేక రకాల పథకాలు రూపొందించి అమలు చేస్తున్నాయి. ఇప్పటికీ కనీస అవసరాల కోసం ప్రజలు ప్రభుత్వాల వైపు ఎదురు చూస్తున్నారు. కాని రెండు శతబ్దాల క్రితం కూడు, గుడ్డ, గూడు అవసరాలే అత్యంత ప్రాధాన్యమైనవి. దేశం పరాయి పాలనలో ఉన్నపుడే ఈ దేశాభివృద్ధి లో శుద్ర జాతులకు చదువు కావాలని 1848 జనవరి లో పూణే లోని భిడేవాడా లో మొదటి బాలికల పాఠశాల స్థాపించడం జరిగింది. అంటే ప్రజా సంక్షేమం తో పాటు విద్యకు ప్రాధాన్యత ఇచ్చారు మహాత్మా జ్యోతి రావు పూలే దంపతులు. హేతుబద్దత లింగ సమానత్వ భావజాల విప్లవం మొదలైంది. విద్య లేక వివేకం లేదు వివేకం లేక నీతి లేదు నీతి లేనిదే పురోగతి లేదు పురోగతి లేక విత్తం లేదు విత్తం లేకనే శూద్రులు అదోగతి పాలయ్యారు ఇంత అనర్ధము ఒక్క అవిద్య వల్లనే అని పూలే దంపతులు భావించి పరిష్కార మార్గం కోసమే బాలిక పాఠశాల లను స్థాపించారు. విలువలు, నైతికత, సమతావాదం మరియు ఆర్థిక సామాజిక మార్పు రావాలని భావించారు. ఇక్కడి మూల వాసుల ఆర్థిక, రాజకీయ, మరియు సాంస్కృతిక పునరుజ్జీవనం కోసం పోరాటం చేశారు. పాలిత ప్రజలు పాలనలో భాగస్వామ్యం అవసరాన్ని గుర్తించారు. మహాత్మా జ్యోతి రావు పూలే ఒకవైపు పోరాటాలు చేస్తూనే భవిష్యత్ మార్పు కోసం గులాంగిరి రచన తో పుక్కిటి పురాణాల హేతుభద్దతను ప్రశ్నించారు. వ్యవసాయ, పారిశ్రామిక రంగాల అంశాలతో చార్నాకోలా రాశారు. మూఢ నమ్మకాలు, అంటరానితనం, వితంతు వివాహలు, బాల్యవివాహలురద్దు కోసం మరియు అనేక సామాజిక రుగ్మతలు నిర్మూలాన చేయడానికి ఎన్నో రూపాలలో రచనలు, కరపత్రాలు రాసారు.అమెరికా లోని నల్లజాతీయుల పోరాటం లో ఇది పోలికను కలిగి ఉంటుంది. సాంస్కృతిక పోరాటానికి 1873 సెప్టెంబర్ 24 న సత్యశోధక సమాజ్ ను ఏర్పాటు చేసాడు. నలుపే అందం అనే నల్ల జాతి పోరాట నినాదం ఇక్కడ శూద్రు, అతిశూద్ర ప్రజల ఆత్మన్యూనత పోగొట్టేదిగా ముందుకు సాగింది. బ్రిటిష్ పాలనలో బ్రాహ్మణుల నే కాకుండా బ్రాహ్మనేతరులు కూడా భాగస్వామ్యం కావాలని ప్రాతినిత్యం చేసాడు. జీవిత కాలామంతా సామాజిక మార్పు కోసం పోరాడిన పూలే ను శూద్రుడు కాదు అని బ్రమించారు. తన ఆలోచనలు కేవలం భారతదేశ సమస్యకే కాకుండా ప్రపంచ దేశాల పీడిత ప్రజల విముక్తి బాట అవుతుందని భావించ లేక పోయారు. దానికి ఈ దేశ కుల వివక్ష నే కారణం. 1888 లో పక్షవాతానికి గురై రెండు సంవత్సరాల అనంతరం 1890 నవంబర్ 28 న మరణించారు. నవభారత రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ అంబేద్కర్ మహనీయుడు తన గురువు గా మహాత్మా జ్యోతి రావు పూలే ను ప్రకటించుకొని అఖండ భారతానికి మహెూన్నత రాజ్యాంగం అందించాడు. పూలే కోరుకున్న సమాజం నిర్మాణం కావాలంటే కేవలం ఆయనను మహాత్మునిగా పూజించడం కాకుండా తాను అందించిన బాటలో నడిచి పీడిత వర్గాలు అన్ని విభాగాల్లో అధికార స్థాయికి రావడమే నిజమైన నివాళి మరియు ఆయన ఆశయ కొనసాగింపు....

చేబర్తి యాదగిరి మాదిగ MSc,BEd SA గణితం.మాదిగ ఉద్యోగుల సమాఖ్య (MEF ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి

# చేర్యాలలో 30 పడకల ఆసుపత్రి ప్రారంభం

**– భూమి దానం చేసిన కుటుంబాన్ని ఆహ్వానించకపోవడంపై తీవ్ర నిరాశ**

**మేకార్తి దినపత్రిక నవంబర్ 27 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.**

సిద్దిపేట జిల్లా చేర్యాల మండల కేంద్రంలో కోట్ల వెచ్చించి నిర్మించిన 30 పడకల ప్రాంతీయ ఆసుపత్రిని ఇటీవల ప్రభుత్వం ప్రారంభించింది. ఈ ఆసుపత్రి నిర్మాణానికి అవసరమైన భూమిని ఉచితంగా దానం చేసిన కల్వకుంట సురేందర్ రావు, గుల్లపల్లి యాదగిరి రావు కుటుంబాలను ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఆహ్వానించకపోవడంతో వారు తీవ్ర నిరాశ వ్యక్తం చేస్తున్నారు.చేర్యాల పట్టణంలోని ఈ భూమి మార్కెట్ విలువ దాదాపు కోట్లకు పైమాటే. "మా తాతల కాలం నుంచి మా కుటుంబం సేవా కార్యక్రమాల్లో ముందుంటుంది. ప్రభుత్వ ఆసుపత్రి కోసం భూమి ఇవ్వడం మా కోసం కాదు, ప్రజల కోసం. కానీ ఆసుపత్రి ప్రారంభోత్సవానికి కనీసం ఒక్క ఆహ్వాన పత్రిక కూడా రాలేదు" అని కల్వకుంట సురేందర్ రావు కుమారుడు కల్వకుంట రాజేశ్వరరావు, క్రాంతి కృష్ణ ఆవేదన వ్యక్తం చేశారు.అదే విధంగా కుటుంబ సభ్యులు "మా నాన్నగారు జీవించి ఉన్నప్పుడే భూమి దానం చేశారు. ఆసుపత్రి ప్రారంభం చూడాలని ఎంతో ఆశపడ్డారు. కానీ ఎవరూ



పట్టించుకోలేదు" అని బాధపడ్డారు.గతంలోనూ ఈ కుటుంబాలు పలు దాతృత్వ కార్యక్రమాలు చేపట్టాయి. పాఠశాలలు, దేవాలయాలు, రోడ్లు, నీటి సంస్థల నిర్మాణానికి భూములు ఇవ్వడం, ఆర్థిక సహాయం అందించడం వీరి కుటుంబ సంప్రదాయంగా ఉంది. "సేవ చేస్తే గుర్తింపు అవసరం లేదని మేము భావిస్తాం. కానీ కనీస మర్యాద కూడా చూపించకపోవడం బాధ కలిగిస్తోంది" అని దాతల కుటుంబ సభ్యులు అన్నారు.ఈ విషయంపై స్థానిక అధికారులను సంప్రదించగా, "ఆహ్వాన పత్రికలు పంపినప్పుడు జాబితాలో వారి పేర్లు లేకపోవడం జరిగి ఉంటుంది, ఉద్దేశపూర్వకంగా కాదు" అని సంబంధిత అధికారి తెలిపారు. అయినప్పటికీ దాతల కుటుంబాలు ఈ స్పందనతో సంతృప్తి వ్యక్తం చేయలేదు.చేర్యాల ప్రజలకు ఎంతో ఉపయోగపడే ఈ 30 పడకల ఆసుపత్రి ప్రారంభం ఆనందదాయకమైనప్పటికీ, దాని వెనుక ఉన్న దాతలను మరచిపోవడం పట్ల స్థానికంగా చర్చ నడుస్తోంది.

# అభివృద్ధి ఆగకూడదంటే స్థానిక సంస్థల్లో పాలక పార్టీ గెలవాలి

**మేకార్తి దినపత్రిక నవంబర్ 27. ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి**

ప్రజాస్వామ్యంలో స్థానిక సంస్థల ఎన్నికలు కేవలం రాజకీయ పోటీ కాదు ప్రతి గ్రామం, ప్రతి వార్డు, ప్రతి కుటుంబ భవిష్యత్తును నిర్ణయించే కీలక ద్వారం. ఈ సందర్భంలో ప్రజలు పాలక పార్టీకి ఓటు వేయడం ఎందుకు అత్యంత అవసరమో, ఎందుకు అత్యంత సమయోచితమో చెప్పడం మా బాధ్యత. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి ప్రయాణం గ్రామ పంచాయతీ నుంచి మున్సిపాలిటీ వరకు నేరుగా అనుసంధానమై ఉన్న కీలక వ్యవస్థ స్థానిక సంస్థలు. ఇవి పాలక పార్టీ చేతుల్లో ఉంటే ప్రజలకు నేరుగా లాభాలు చేరే మార్గం మరింత విస్తరిస్తుంది.

**.అభివృద్ధి వేగం ప్రజలకు చేరే మార్గం సులభం**

రహదారులు, విద్యుత్, కాల్వలు, ఆరోగ్య కేంద్రాలు, పాఠశాలలు ఇలాంటి రోజువారీ జీవనానికి సంబంధించిన పనులు పాలక పార్టీ నేతృత్వంలో ఉన్న స్థానిక సంస్థలకు ప్రాధాన్యతగా అందుతాయి. అవసరంలేని ఆలస్యం, అధికారుల నిర్లక్ష్యం, అనవసర అడ్డంకులను పాలక పార్టీ స్థానిక ప్రతినిధులు పూర్తిగా తొలగిస్తారు.
నిధుల విడుదలలో అడ్డంకులు లేకుండా పాలక పార్టీకి చెందిన స్థానిక సంస్థలకు రాష్ట్ర ప్రభుత్వం నిధులు, గ్రాంట్లు, ప్రత్యేక ప్యాకేజీలు వేగంగా అందుతుంది.
ప్రజా ప్రయోజనాల పనులు మధ్యలో ఆగకుండా, గ్రామానికీ పట్టణానికీ నిరంతర అభివృద్ధి చేరుతుంది.

**.ప్రభుత్వ పథకాలు నేరుగా అర్హుల చేతులకు**

రైతు, మహిళ, యువత, వృద్ధులు, చిన్న వ్యాపారులు ప్రతి వర్గానికీ ప్రభుత్వం అందిస్తున్న పథకాలు గ్రామ స్థాయి అధికారులతో సమన్వయం ఉన్న నాయకత్వం ఉన్నప్పుడే సజావుగా అమలవుతాయి.

**. ప్రజల సమస్యలకు తక్షణ పరిష్కారం**

పాలక పార్టీ స్థానిక సంస్థలకు అధికారులతో సంబంధం, బాధ్యత, ప్రభావం ఉంటుంది. అంటే ప్రజా సమస్య పరిష్కారం ఒక్క ఫోన్ కాల్ దూరంలో ఉంటుంది. విద్యుత్ లోపం నుంచి రోడ్డు మరమ్మత్తు వరకు సమస్యలు ప్రభుత్వం దృష్టిలో వెంటనే వస్తాయి.

**. అభివృద్ధి వ్యతిరేక శక్తులకు గట్టి చెక్**



ప్రతిపక్షాలు సృష్టించే అనవసర రాజకీయ కలహాలు, అభివృద్ధి అడ్డుకోవాలనే ఆటలు, ప్రజల ప్రయోజనాల పేరుతో చేసే డ్రామాలకు పాలక పార్టీ స్థానిక సంస్థలు దృఢమైన చెక్.ప్రజల అభివృద్ధి ప్రధాన లక్ష్యం. రాజకీయ ఆటలు సున్నా. ప్రభుత్వం ప్రజల మధ్య బలమైన వంతెన పాలక పార్టీ నాయకత్వంలో ఉన్న స్థానిక సంస్థలు ప్రజల పలుకు, ప్రజల నమ్మకం, ప్రజల బాధ్యతను నేరుగా ప్రభుత్వానికి తీసుకెళ్తాయి. గ్రామ సమస్య అదే రోజు మంత్రివర్గానికి చేరే అవకాశం ఇది పాలక పార్టీకి ఓటు వేసినప్పుడే. అభివృద్ధి ఆగకూడదంటే ప్రగతి కొనసాగాలంటే ప్రతి పథకం ప్రతి ఇంటికి చేరాలంటే స్థానిక సంస్థల్లో పాలక పార్టీ విజయం తప్పనిసరి.ప్రజల అభివృద్ధి మా లక్ష్యం.మీ ఓటు అభివృద్ధికి ఇచ్చే బలమైన హామీ.

# అంతర్జాతీయ (తానా) సాహిత్య సదస్సుకు లింగన్నపేట విద్యార్థులు.





**మేకార్తి దినపత్రిక నవంబర్ 27 గంభీరావుపేట మండల రిపోర్టర్**

అంతర్జాతీయ (తానా) ఉత్తర అమెరికా తెలుగు సంఘం వారు నిర్వహించే సాహిత్య సదస్సుకు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లింగన్నపేట విద్యార్థులు పి.రిషిక పద్యం,బి రాజశేఖర్ వచన కవిత విభాగాల్లో ఎంపికైనట్లు తెలుగు ఉపాధ్యాయులు నరేందర్, రాజయ్య గార్లు తెలిపారు.వీరికి నవంబర్ 30న అంతర్జాలంలో వీరూ తమ కవితలను వినిపించనున్నట్టు తెలిపారు.చక్కని ప్రతిభను కనబరిచి అంతర్జాతీయ స్థాయికి వెళ్ళిన విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు సంటి గంగారాం గారు మరియు ఉపాధ్యాయుల బృందం అభినందనలు తెలిపారు.

# నూతన ప్రెస్ క్లబ్ కార్యవర్గానికి బిజెపి ఘన సన్మానం

**– బిజెపి మండల అధ్యక్షులు కూడె రమేష్ ఆధ్వర్యంలో**

**మేకార్తి దినపత్రిక నవంబర్ 27 గంభీరావుపేట మండల రిపోర్టర్**



గంభీరావుపేట మండలం టీయూడబ్ల్యూజే ఐజేయు ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గానికి బిజెపి నాయకులు గురువారం ఘనంగా సన్మానించారు. మండల ఐజేయు ప్రెస్ క్లబ్ అధ్యక్షులుగా అబ్దుల్ రహీం, ఉపాధ్యక్షులుగా లింగారెడ్డి గారి అర్జున్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా అరిగే రమేష్, సహాయ కార్యదర్శిగా పల్లె శ్రీనివాస్, కోశాధికారిగా సిరిపురం అంజయ్య, లతోపాటు నూతన కార్యవర్గ సభ్యులను బుధవారము ఎన్నుకోగా వారిని బిజెపి మండల నాయకులు ఘనంగా సన్మానించారు మండల కేంద్రంలోని ప్రెస్ క్లబ్ లో కార్యక్రమాన్ని నిర్వహించారు. నూతన కార్యవర్గానికి సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో మండల బిజెపి అధ్యక్షుడు కోడె రమేష్, మాజీ మండల బిజెపి అధ్యక్షుడు గంట అశోక్, జిల్లా అధికార ప్రతినిధి దేవస్థానం కృష్ణ, ప్రధాన కార్యదర్శి మల్లేష్ యాదవ్, ఉపాధ్యక్షులు ఎలేందర్, సీనియర్ నాయకులు పత్తి స్వామి రాజ్, నాగరాజ్ గౌడ్, దేవేందర్ గౌడ్, నరసింహులు, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల సాధారణ గ్రామపంచాయతీ ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చినందున

**లైసెన్స్ తుపాకులు కలిగి ఉన్న వ్యక్తులు స్థానిక పోలీస్ స్టేషన్లో (డిపాజిట్ చేయాలి) అప్పగించాలి**

**మేకార్తి దినపత్రిక నవంబర్ 27 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.**



సిద్దిపేట పోలీస్ కమిషనర్ ఎస్ఎం విజయ్ కుమార్ మాట్లాడుతూ స్థానిక సంస్థల సాధారణ (గ్రామపంచాయతీ )ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చినందున లైసెన్స్ తుపాకులు కలిగి ఉన్న వ్యక్తులు వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్లో తేదీ: 29-11-2025 రోజు లోపు డిపాజిట్ చేయాలి. ఎన్నికల కోడ్ పూర్తయిన తర్వాత తిరిగి నిబంధనల ప్రకారం తీసుకొని వెళ్లవచ్చును. తేదీ 29.11.2025 లోపు తుపాకులు డిపాజిట్ చేయని వారిపై రాష్ట్ర ఎలక్షన్ కమిషన్ ఆదేశానుసారం తగు చర్యలు తీసుకోవడం జరుగుతుంది. పారదర్శకంగా నిష్పక్షపాతంగా ఎన్నికల నిర్వహణ గురించి అన్ని చర్యలు తీసుకోవడం జరుగుతుంది. ఎలక్షన్ కమిషన్ ఆదేశాలను ప్రజలు, ప్రజా ప్రతినిధులు, తూచా తప్పకుండా పాటించాలని సూచించాడమైనదని, జిల్లాలోని సరిహద్దు పోలీస్ స్టేషన్లలో 05 చెక్పోస్టులు ఏర్పాటు చేయడం జరిగింది, 24%శ%7 వాహనాలు తనిఖీ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.

# సరస్వతి దేవి విగ్రహా ఆవిష్కరణ

**మేకర్తి దినపత్రిక నవంబర్ 27 గంభీరావుపేట మండల రిపోర్టర్**





గంభీరావుపేట మండల కేంద్రంలో గల ఆక్స్ఫర్డ్ ప్రైవేట్ పాఠశాలలో ఈరోజు సరస్వతీ విగ్రహా ఆవిష్కరణ విద్యార్థులచే నిర్వహించడం జరిగింది సరస్వతి దేవి చక్కని విద్యాబుద్ధులు నేర్పి వారి జీవితాలను సుఖమయం చేయాలని కోరుతూ ఇట్టి కార్యక్రమాన్ని పాఠశాలలో నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు లక్కిరెడ్డి సంతోష్ రెడ్డి బచ్చు రాంప్రసాద్ చేపూరి కిషన్ పంతుల వారి పద్మజ, చాత్రబోయిన దేవరాజు మరియు ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు

# తెలంగాణ దళిత పరిరక్షణ సమితి రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షునిగా. ఎర్ర వినయ్. నియామకం

**మేకార్తి దినపత్రిక నవంబర్ 27 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.**



తెలంగాణ దళిత పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్ళపల్లి మండలం జిల్లెల్ల గ్రామంలో నిర్వహించినటువంటి సమావేశంలో. రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షునిగా నియమించడం జరిగింది.
ఈ సందర్భంగా వ్యవస్థాపక అధ్యక్షులు సంపత్ సందీప్ మాట్లాడుతూ సమాజంలో దళితులపై రోజురోజుకు ఇంకా వివక్షత కొనసాగుతుంది. ఇందుకు ఉదాహరణ మొన్న జరిగినటువంటి గవాయి ఉదాంతమే నిదర్శనము అలాగే తెలంగాణలో ఉన్నటువంటి దళిత కార్మికులకు కోటి రూపాయల ప్రమాద బీమా కల్పించాలి. అలాగే 40 సంవత్సరాలు నిండిన కార్మికులకు పెన్షన్స్ సౌకర్యం కూడా కల్పించాలని ఈ సందర్భంగా డిమాండ్ చేయడం జరిగింది. రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షుడు ఎర్ర నవీన్ మాట్లాడుతూ. నాపై నమ్మకంతో జిల్లా అధ్యక్ష బాధ్యతలు అప్పగించినందుకు రాష్ట్ర అధ్యక్షులకు మరియు ఇతర నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు రాబోయే రోజుల్లో దళిత కార్మికుల సమస్యలపై అలాగే సఫాయి కార్మికుల సమస్యలపై పోరాటం చేస్తానని తెలిపారు

# గోండు గూడ గ్రామంలో అన్ని సౌకర్యాలు కల్పిస్తా

- గోండు గూడలకు రాజ్యం కల్పించిన ఘనత కేసీఆర్ ది
- గ్రామ సందర్శనలో ఎమ్మెల్యే అనిల్ జాదవ్





**మేకార్తి దినపత్రిక నవంబర్ 27**
**నేరడిగొండ మండల్ ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి**

నెరడిగొండ మండలంలోని ఇజ్జార్ జిపి పరిధిలోని మారుమూల గోండుగూడ గ్రామాన్ని బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ పర్యటించారు. గ్రామానికి విచ్చేసిన ఎమ్మెల్యే అనిల్ జాదవ్ కి ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం గ్రామస్తులు, మహిళలు శాలువతో సన్మానించారు. సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లాడుతూ.. గూడాలకు రాజ్యం కల్పించిన ఘనత కేసీఆర్ దని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రాథోడ్ సజన్, రవీందర్ రెడ్డి, రమేష్, అనిల్ యాదవ్, భారత్, రవీందర్, గంగాసింగ్, నజీర్, రాహుల్ తదితరులు ఉన్నారు.

# TUWJ (IJU), నూతన కార్యవర్గానికి సన్మానం



**- బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు బండ రమేష్**

గంభీరావుపేట మండలం నూతన టియుడబ్ల్యూజే ఐజేయు కార్యవర్గంను బిఆర్ఎస్ సీనియర్ నాయకులు మాజీ వార్డు మెంబర్ల ఫోరం మండల అధ్యక్షులు ముస్తఫానగర్ మాజీ ఉపసర్పంచ్ బండ రమేష్ వారిని సన్మానించడం జరిగింది

# జిల్లా పరిధిలో పోలీస్ యాక్ట్ అమలు: జిల్లా ఎస్పీ మహేష్ బి.గీతే




**మేకార్తి దినపత్రిక, నవంబర్ 27, సిరిసిల్ల జిల్లా ప్రతినిధి**

శాంతి భద్రతలను దృష్టిలో వుంచుకొని పోలీస్ యాక్ట్ 1861 ప్రకారం నెల రోజుల (నవంబర్ 1వ తేది నుండి 30 వరకు) పాటు జిల్లా వ్యాప్తంగా పోలీసు యాక్ట్ అమలులో ఉంటుందని జిల్లా ఎస్పీ తెలిపారు.దీని ప్రకారం పోలీసు అధికారుల అనుమతి లేకుండా ఎలాంటి ధర్నాలు, రాస్తా రోకోలు, నిరసనలు, ర్యాలిలు, పబ్లిక్ మీటింగ్ లు, సభలు, సమావేశాలు నిర్వహించరదాని నిబంధనలకు విరుద్దిదంగా డి.జే వినియోగించారాదని తెలిపారు. శాతిభద్రతలకు భంగం కలిగించే విధంగా ప్రభుత్వ ఆస్తులకు నష్టం కల్గించే చట్ట వ్యతిరేక కార్యక్రమాలు చేపట్టరాదని సూచించారు.కాబట్టి జిల్లా ప్రజలు పోలీసు వారికి ఇట్టి విషయంలో సహకరించాలని శాంతిభద్రతల పరిరక్షణకు నిరంతరం శ్రమిస్తున్న పోలీసులకు అన్ని వర్గాల ప్రజలు సహకారం అందించాలని సూచించారు.

# ఆటో డ్రైవర్లు తప్పకుండా యూనిఫామ్ ధరించాలి

**మేకార్తి దినపత్రిక నవంబర్ 27**
**సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.**



డ్రైవింగ్ లైసెన్స్, మరియు ట్రాఫిక్ నిబంధనలు, రోడ్డు నిబంధనల, గురించి అవగాహన కల్పించిన సిద్దిపేట ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ కుమార్.ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ సిద్దిపేట పట్టణం పరిసర ప్రాంతాలలో ఉండే ఆటో డ్రైవర్లు తప్పకుండా యూనిఫామ్ ధరించాలని సూచించారు, మరియు పోలీసులు ఏర్పాటు చేసిన పార్కింగ్ ప్రదేశాలలో ఆటోలు పెట్టుకోవాలని, ఎక్కడపడితే అక్కడ ఆటోలు పార్కు చేయవద్దని తెలిపారు, ఆటో డ్రైవర్లు క్రమశిక్షణతో క్రమ పద్ధతిగా ఆటోలు పెట్టుకోవాలని తెలిపారు, ఆటోల పైన ఇష్టం ఉన్నట్లు పేర్లు రాసుకుని మరియు డీజే బాక్సులు, సౌండ్ బాక్స్ లు పెద్దగా పెట్టుచు ఆటోలో కూర్చున్న వారికి మరియు రోడ్డుపై వెళ్లే వారికి ఇబ్బంది కలిగించవద్దని హెచ్చరించారు. మరియు ఆటోలో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకోవద్దని ఏదైనా ప్రమాదం జరిగితే ప్రాణాలు కోల్పోయే అవకాశం ఉంటుందని తెలిపారు. డీజే బాక్సులు పెట్టి ప్రయాణికులను ఇబ్బంది పెట్టవద్దని హెచ్చరించారు ఆటో డ్రైవర్లు డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా ఆటోలు నడపవద్దని సూచించారు. ప్రతి ఒక్కరూ డ్రైవింగ్ లైసెన్స్ ఇన్సూరెన్స్ వాహనానికి సంబంధించిన డాక్యుమెంట్స్ తప్పకుండా వెంబడి ఉంచుకోవాలని సూచించారు. రాంగ్ సైడ్ డ్రైవింగ్ చేయవద్దని సూచించారు. సెల్ ఫోన్ మాట్లాడుతూ ఆటోలు నడపవద్దని తెలిపారు. ప్రతి ఆటో డ్రైవర్ క్రమశిక్షణతో ఆటోను నడిపి మంచి పేరు తెచ్చుకోవాలని సూచించారు.ఆటోలో ఎక్కే ఒంటరి మహిళలపై అసభ్యంగా ప్రవర్తించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రతి ఆటో డ్రైవర్ క్రమశిక్షణ మర్యాదతో మాట్లాడి ప్రయాణికుల మన్ననలు పొందాలని తెలిపారు. క్రమశిక్షణగా ఉండే ఆటో డ్రైవర్లను గుర్తించి సంవత్సరానికి ఒకసారి సన్మానించడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఎస్ఐ విజయభాస్కర్, మరియు ట్రాఫిక్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థలఎన్నికలపై బిజెపి కార్యకర్తల సమావేశం





**- బిజెపి మండల అధ్యక్షులు కోడె రమేష్ ఆధ్వర్యంలో**

**మేకార్తి దినపత్రిక నవంబర్ 27**
**గంభీరావుపేట మండల రిపోర్టర్**

ఈరోజు మండల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ గ్రామపంచాయతీ ఎన్నికలలో కాషాయ జెండా ఎగరవేస్తామని తెలిపారు.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా రాజన్న సిరిసిల్ల జిల్లా ఉపాధ్యక్షులు శీలం రాజు గారు విచ్చేసి మాట్లాడుతూ గత బి ఆర్ ఎస్ మరియు కాంగ్రెస్ పార్టీలో ఇచ్చిన హామీలను అమలు చేయలేదని వారి వైఫల్యాలను స్థానిక సంస్థల ఎన్నికలలో తమ ఓటు హక్కుతో బుద్ధి చెప్పి భారతీయ జనతా పార్టీ బలపరిచినటువంటి సర్పంచ్ వార్డ్ సభ్యుల అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. మరియు ప్రతి కార్యకర్త కంకణ బద్ధులై మన అభ్యర్థుల గెలుపు కు కృషి చేయాలని పిలుపునిచ్చారు భారతీయ జనతా పార్టీ బలపరిచిన అభ్యర్థిని ఏకగ్రీవంగా ఎన్నుకున్న గ్రామపంచాయతీకి కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ కుమార్ గారి ఎంపీ నిధుల నుండి పది లక్షల రూపాయలను ఇస్తానని ప్రకటించారని తెలిపారు. ఈ సమావేశంలో ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి కొక్కు దేవేందర్ యాదవ్ జిల్లా అధికార ప్రతినిధి దేవసాని కృష్ణ మండల ప్రధాన కార్యదర్శి మల్లేష్ యాదవ్ ఉపాధ్యక్షులు ఏలేందర్ మోహన్ నర్సింలు సీనియర్ నాయకులు పత్తి స్వామి గంట అశోక్ నాగరాజుగౌడ్ దేవేందర్ గౌడ్ స్వామి రాజు నర్సింలు మురళీ గౌడ్ రవీందర్ సత్యం సంతోష్ రమేష్ శ్రీనివాస్ గౌడ్ భాస్కర్ నాయక్ బాలయ్య పూల్య నాయక్ దేవేందర్ నాయక్ శ్రీనివాస్ చారి రాజు అంజన్ రావు శంకర్ నవీన్ మహేష్ యాదవ్ రాకేష్ ప్రసాద్ అరవింద్ నవీన్ రాజేష్ అనిల్ ముఖ్య నాయకులు పాల్గొన్నారు

# చలిలో వణికే బతుకులకు 'గద్దపాటి' వెచ్చని ఆదరణ

**- పేదల పాలిట ఆపద్బాంధవుడు పృథ్వీరాజ్**

**మేకార్తి దినపత్రిక నవంబర్ 27**
**సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.**




చలి తీవ్రతకు ఇబ్బంది పడుతున్న నిరుపేదలకు అండగా మేమున్నామంటూ గద్దపాటి ఫౌండేషన్ మరోసారి తన దాతృత్వాన్ని చాటుకుంది. జనగామ జిల్లా, నర్మేట మండల కేంద్రంలోని కర్మేలు ప్రార్థన మందిరంలో ఫౌండేషన్ వ్యవస్థాపక చైర్మన్ గద్దపాటి పృథ్వీరాజ్ ఆధ్వర్యంలో బృహత్తర దుప్పట్ల పంపిణీ కార్యక్రమం జరిగింది.?ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్థానిక సంఘ కాపరి అరుణ్ కుమార్ మరియు నేషనల్ కోఆర్డినేటర్ శాంతి కుమార్ హాజరై, తమ చేతుల మీదుగా వృద్ధులకు, పేదలకు దుప్పట్లను అందజేశారు. ఈ సందర్భంగా గద్దపాటి పృథ్వీరాజ్ మాట్లాడుతూ.. "సాటి మనిషి కష్టంలో ఉన్నప్పుడు ఆదుకోవడమే నిజమైన మానవత్వం, ఈ చలికాలంలో పేదలకు వెచ్చదనాన్ని పంచాలనే ఉద్దేశంతోనే ఈ కార్యక్రమం చేపట్టాం" అని తెలిపారు.?దుప్పట్లు అందుకున్న లబ్ధిదారులు మాట్లాడుతూ.. ఈ చలిలో తమను గుర్తించి సాయం చేసిన గద్దపాటి ఫౌండేషన్‌కు, పృథ్వీరాజ్ కి చేతులెత్తి మొక్కుతున్నామని కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దైవ సేవకులు, సంఘ పెద్దలు, స్త్రీలు, యువకులు మరియు చిన్నారులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు....

# బోథ్ నియోజకవర్గం పంచాయతీ ఎన్నికలపై కాంగ్రెస్ దూకుడు

**- మొదటి విడతలో ఉన్న ఇచ్చోడ, సిరికొండ మండల నాయకులతో ఆడే గజేందర్ కీలక సమావేశం**
**- బోథ్ నియోజకవర్గంలో ఏకగ్రీవ పంచాయతీలకు అదనంగా రూ. 10 లక్షలు ప్రకటించిన బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్**

**మేకార్తి దినపత్రిక నవంబర్ 27**
**ఇచ్చోడ మండల్ ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి**




బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్ నేడు ఇచ్చోడ మండల నాయకులతో ఇచ్చోడ పార్టీ కార్యాలయంలో, సిరికొండ మండల నాయకులు సిరికొండ పట్టణ కేంద్రంలో మరియు గ్రామ సర్పంచ్ అభ్యర్థులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. పంచాయతీ ఎన్నికల వ్యూహం, అభ్యర్థుల ఎంపిక, పార్టీ విధానాలపై ఈ సమావేశలలో విస్తృతంగా చర్చించారు. సమావేశంలో ఆడే గజేందర్ మాట్లాడుతూ గ్రామ పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగురవేయాలి. ప్రజల అభివృద్ధి, గ్రామాల పురోగతి మన లక్ష్యం," అని స్పష్టం చేశారు అలాగే ఎకగ్రీవంగా ఎన్నికైన పంచాయతీలకు ప్రభుత్వం ప్రకటించిన రూ.10 లక్షల నిధులతో పాటు, "నాకు వచ్చే నిధులలో నేను కూడా ఆ గ్రామ పంచాయతీకి అదనంగా రూ.10 లక్షలు కేటాయిస్తా అని ఆయన హామీ ఇచ్చారు.లి కార్యక్రమంలో ఇచ్చోడ వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ సత్యవతి కోటేశ్వర్, ఇచ్చోడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కళ్ళెం నారాయణ రెడ్డి, సిరికొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు షేక్ ఇమామ్, సీనియర్ నాయకులు, వివిధ మండల నాయకులు, గ్రామ స్థాయి నాయకులు, అభ్యర్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం 46 జీవోతో బీసీలను ముంచాలని చూస్తుంది.

**– జాతీయ బీసీ సంక్షేమ సంఘం యూత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శీలం స్వామి.**

**మేకార్తి దినపత్రిక, నవంబర్ 27 ముస్తాబాద్**
సర్పంచ్ ఎన్నికలలో బీసీ రిజర్వేషన్లు తగ్గించి కాంగ్రెస్ పార్టీ బీసీలకు నమ్మకద్రోహం చేసిందని, గత బీఆర్ఎస్ పార్టీ 2019 ఎన్నికలలో కంటే ఈ ఎన్నికలలో కాంగ్రెస్ బీసీలను రాజకీయంగా ఊచకోతకోయాలని చూస్తుందని జాతీయ బీసీ సంక్షేమ సంఘం యూత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శీలం స్వామి ముస్తాబాద్ లో అన్నారు. ఈ సందర్భంగా శీలం స్వామి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల వాగ్దానంలో ఇచ్చిన కామారెడ్డి బీసీ డిక్లరేషన్ ను అమలు చేయకుండా ఎలక్షన్లకు పోవడాన్ని బీసీలను మోసం చేయడమేనని అన్నారు.బీసీలకు న్యాయం చేస్తున్నామని పాలాభిషేకాలు చేపించుకున్న సీఎం రేవంత్ రెడ్డి ఎన్నికల సమయానికి బీసీలను నిండా ముంచాలని చూస్తున్నారని అన్నారు.కాంగ్రెస్ ఇదే విధంగా మోసపూరితంగా పోతే బీసీలు రాష్ట్రాన్ని అగ్నిగుండం చేస్తూ, పెద్దఎత్తున ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాటం చేస్తామన్నారు. జనాభా ప్రకారం విద్యా, ఉద్యోగ రిజర్వేషన్లతో పాటు స్థానిక సంస్థల రిజర్వేషన్లను కల్పించే సమస్యకు శాశ్వత పరిష్కారం లభించడానికి రాజ్యాంగ సవరణ జరగాలని, మొన్న బీసీ జేఏసీ ఇచ్చిన తెలంగాణ "బంద్" కు అన్ని రాజకీయ పార్టీలు మద్దతు ఇచ్చినట్టే రాజ్యాంగ సవరణకు కూడా మద్దతు ఇవ్వాలని కోరారు. రిజర్వేషన్ల సమస్యకు ప్రతిసారి వ్యతిరేకంగా కోర్టు తీర్పులు వస్తున్నాని, దీనికి రాజ్యాంగ బద్దత కల్పించడమే శాశ్వత పరిష్కారమన్నారు. స్థానిక సంస్థల రిజర్వేషన్లు విషయంలో మహారాష్ట్ర, ఉత్తర ప్రదేశ్, మధ్యప్రదేశ్, కర్ణాటక, బీహార్ రాష్ట్రాల్లో కూడా బీసీలకు వ్యతిరేకంగా తీర్పులు వచ్చాయని కానీ ఆ రాష్ట్రాలలో బీసీలు తిరగబడలేదు. ఉద్యమాలు చేయలేదు. కానీ మన రాష్ట్రంలో బీసీ రిజర్వేషన్ల రక్షణ కోసం రాష్ట్ర బంద్ జరపడం గర్వించదగిందని అన్నారు. ఇది మన రాష్ట్రంలోని బీసీల చైతన్యానికి ప్రతీక అన్నారు.రాజ్యాంగంలోని ఆర్టికల్ 243-%ణ%6 ప్రకారం స్థానిక సంస్థలోని బీసీ రిజర్వేషన్లు పెంచే అధికారం రాష్ట్ర ప్రభుత్వానికి రాజ్యాంగ అధికారం ఇచ్చింది. కావున అసెంబ్లీలో చట్టం చేశారు జీవో తీసి వెంటనే ఎన్నికలు జరపవచ్చు ఏమైనా న్యాయపరమైన సమస్యలు వస్తే సుప్రీంకోర్టుకు ఏ కోర్టుకు ఎవరైనా వెల్లిన బీసీల, కేసులు గెలిచే అవకాశం ఉంది ఎందుకంటే జనాభా లెక్కలు ఉన్నవి అసెంబ్లీ చట్టం చేశారు. అలాగే



సుప్రీంకోర్టు అగ్రకులకు 10శాత్తం రిజర్వేషన్లు పెట్టినప్పుడు కేసులో 50% సీలింగ్ ఎత్తివేసింది. పైగా ఇందిరా సహానీ కేసులో ఎంపరికల్ డాటా ఉంటే 50% సీలింగ్ ను అధిగమించవచ్చునని సుప్రీం కోర్టు తీర్పు కూడా ఉన్నది. ఇప్పుడు అన్ని కోణాల్లో చూస్తే కేసు గెలిచే అవకాశం ఉంది. చట్ట ప్రకారము, న్యాయప్రకారము రాజ్యాంగపరమైన అవరోధాలు లేవు కావున చివరకు సుప్రీంకోర్టులో కేసు గెలుస్తుంది. ఎందుకంటే రిజర్వేషన్లు పెంచడానికి న్యాయపరమైన చట్టపరమైన రాజ్యాంగపరమైన అవరోధాలు ఏమీ లేవు కేసు బలంగాయుంది. రిజర్వేషన్లు పెంచడానికి కులాల వారీగా లెక్కలు తీశారు. అసెంబ్లీలో చట్టం చేశారన్నారు. రిజర్వేషన్ల కేసులో 80 బీసీ సంఘాలు ఇంప్లీడ్ కేసులు వేశారు పిటిషనర్ల వాదన కూడా వినకుండా స్టే ఎలా ఇస్తారని ప్రశ్నించారు. ఇది చాలా అన్యాయం అన్నారు. ఈ కేసు రాజ్యాంగపరంగా బలంగా యుంది. రాజ్యాంగంలోని 243-%ణ%-6 ప్రకారం రాష్ట్ర ప్రభుత్వానికి బీసీ రిజర్వేషన్లను నిర్ణయించే అధికారం ఉంది. దీని ప్రకారం జీవో జారీ చేశారు. చట్ట ప్రకారమే జీవో విడుదల చేశారు. ప్రజల చేత ఎన్నుకోబడి శాసనసభలో బీసీ బిల్లు పాసయింది. న్యాయపరంగా కూడా జీవోకు బలం ఉంది. మండల్ కమిషన్ కేసు సందర్భంగా 9 మంది జడ్జీల ధర్మాసనం తీర్పు ప్రకారం జనాభా లెక్కలు ఉంటే దానిని అనుగుణంగా రిజర్వేషన్లు పెంచవచ్చు అని తీర్పు చెప్పింది. ప్రత్యేకంగా డెడికేటెడ్ బీసీ కమిషన్ వేసే జనాభా లెక్కలు తీసి రిజర్వేషన్లు పెంచుకోవచ్చని సుప్రీంకోర్టు కృష్ణమూర్తి కేసులో తీర్పు చెప్పిందని అన్నారు.ఈ కార్యక్రమంలో ఈర్ల విజయేందర్, కోడె శ్రీనివాస్, మాచర్ల బాలయ్య, చీకోటి మహేష్, ఈర్ల కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

# గంభీరావుపేట మండల కాంగ్రెస్ కార్యకర్తల సమావేశం



**మేకార్తి దినపత్రిక నవంబర్ 27 గంభీరావుపేట మండల రిపోర్టర్**
స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటాలని గురువారం గంభీరావుపేటమండల కాంగ్రెస్ అధ్యక్షుడు హమీద్ కాంగ్రెస్ కార్యకర్తలతో ముఖ్య సమావేశం నిర్వహించారు . మండల కాంగ్రెస్ అధ్యక్షుడు హమీద్ మాట్లాడుతూ, గత 22 మాసాల నుంచి తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో వచ్చాక బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీ అనేక సంక్షేమ పథకాలు చేపట్టి ప్రతి గడపకు ఆ సంక్షేమ పథకాలను అందజేశారని, రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ చేపట్టిన సంక్షేమ మరియు అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లో విస్తృతంగా తీసుకువెళ్లి ప్రచారం నిర్వహించాలని తద్వారా గంభీరావుపేట మండల కేంద్రంలో అత్యధిక స్థానాలు కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకోవాలని కాంగ్రెస్ పార్టీ నాయకులకు కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు ప్రతి కష్టపడిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తకు కాంగ్రెస్ పార్టీ అధిష్టానం అన్నివేళలా అండగా ఉంటుందని పునరుద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మూల రామచంద్ర రెడ్డి, అక్క పెళ బాలయ్య , మల్యాల రాజు, మేడ భాస్కర్, గౌరీ శంకర్, బంగ్లా రాజు గౌడ్, గోపగారి లక్ష్మీనారాయణ గౌడ్, పెద్దూరి రాజు గౌడ్, పంతం సురేష్, రాగులఅంజిరెడ్డి, మండల యూత్ అధ్యక్షుడు స్వామి, గుడి కాడి మల్లయ్య, కూడెల్లి రామచంద్రారెడ్డి, బాల్ రెడ్డి , విట్టల్ నాయక్, తో పాటు పలు కాంగ్రెస్ కార్యకర్తలుపాల్గొన్నారు.

# జిల్లా పరిధిలో పోలీస్ యాక్ట్ అమలు: జిల్లా ఎస్పీ మహేష్ బి.గీతే



**మేకార్తి దినపత్రిక, నవంబర్ 27 సిరిసిల్ల జిల్లా ప్రతినిధి**
శాంతి భద్రతలను దృష్టిలో వుంచుకొని పోలీస్ యాక్ట్ 1861 ప్రకారం నెల రోజుల (నవంబర్ 1వ తేది నుండి 30 వరకు) పాటు జిల్లా వ్యాప్తంగా పోలీసు యాక్ట్ అమలులో ఉంటుందని జిల్లా ఎస్పీ తెలిపారు.దీని ప్రకారం పోలీసు అధికారుల అనుమతి లేకుండా ఎలాంటి ధర్నాలు,రాస్తా రోకోలు,నిరసనలు, ర్యాలిలు,పబ్లిక్ మీటింగ్ లు,సభలు,సమావేశాలు నిర్వహించరదాని,నిబంధనలకు విరుద్దిదంగా డి.జె వినియోగించారాదని తెలిపారు. శాతిభద్రతలకు భంగం కలిగించే విధంగా, ప్రభుత్వ ఆస్తులకు నష్టం కల్గించే చట్ట వ్యతిరేక కార్యక్రమాలు చేపట్టరాదని సూచించారు.కాబట్టి జిల్లా ప్రజలు పోలీసు వారికి ఇట్టి విషయంలో సహకరించాలని శాంతిభద్రతల పరిరక్షణకు నిరంతరం శ్రమిస్తున్న పోలీసులకు అన్ని వర్గాల ప్రజలు సహకారం అందించాలని సూచించారు.

# టీఆర్టిఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ గా వికృర్తి హనుమాన్లు గౌడ్ ఎన్నిక

**– పిఆర్సిని వెంటనే ప్రకటించాలి**

**మేకార్తి దినపత్రిక నవంబర్ 27 సిరిసిల్ల జిల్లా ప్రతినిధి**



తెలంగాణ రాష్ట్ర టీచర్స్ ఫెడరేషన్ (టి ఆర్ టి ఎఫ్) రాజన్న సిరిసిల్ల జిల్లా శాఖ ఎన్నికలలో జెడ్ పి హెచ్ ఎస్ నిమ్మపల్లి పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్ తెలుగు ఉపాధ్యాయునిగా పనిచేస్తున్న వికృర్తి హనుమాన్లు గౌడ్ టిఆర్టిఎఫ్ స్టేట్ కౌన్సిలర్ గా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. తను టిఆర్టిఎఫ్ స్టేట్ కౌన్సిలర్ గా ఎన్నికైనందుకు చాలా సంతోషంగా ఉందని, తన ఎన్నికకు సహకరించిన జిల్లా శాఖకు కృతజ్ఞతలు తెలియజేశారు. వృత్తి నిబద్ధతతో వ్యవహరిస్తూ సంఘ ఆదేశాలకు కట్టుబడి ఉంటానన్నారు.ఈ సందర్భంగా వికృతి హనుమాన్లు గౌడ్ మాట్లాడుతూ... పిఆర్సి గడువు పూర్తయి రెండు సంవత్సరములు గడిచినను పిఆర్సి నివేదిక తెప్పించుకొని అమలు పరచకపోవడం సరైన పద్ధతి కాదని వెంటనే పిఆర్సి నివేదికను తెప్పించుకుని 60% ఫిట్మెంట్తో అమలు చేయాలని డిమాండ్ చేసినారు. ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్లకు రావలసిన డిఏలు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేయడం జరిగింది.టెట్ క్వాలిఫై అయిన ఉపాధ్యాయులే ప్రమోషన్కు మరియు ఉద్యోగంలో కొనసాగడానికి అర్హులని సుప్రీంకోర్టు ఇటీవల ఇచ్చిన తీర్పుపై సుప్రీంకోర్టులో తిరిగి టిఆర్టి తరపున కౌంటర్ రివ్యూ పిటిషన్ వేయడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో టిఆర్టిఎఫ్ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు బుర్ర కృష్ణ ప్రసాద్ గౌడ్, కోనరావుపేట మండల అధ్యక్షులు, గాజేంగి విష్ణు, టిఆర్టిఎఫ్ రాజన్న సిరిసిల్ల శాఖ ఉపాధ్యక్షులు చర్లపల్లి స్వాతి, ఎనుగందుల మానస తదితరులు పాల్గొన్నారు.

# హైద్రాబాద్ విధ్యానగర్ లోని అర్.కృష్ణయ్య బీసీ జేఏసీ చైర్మన్ నివాసంలో బీసీ సాధికారిత సంఘ రాష్ట్ర నేతల సమావేశం!



**మేకార్తి దినపత్రిక, నవంబర్ 27**
రాజ్యాంగ బద్దంగా, చట్టబద్దంగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని, మాట మార్చి 46 జీవోతో పంచాయతీ ఎన్నికలు జరపడాన్ని సమిష్టిగా ఖండించారు! 46 జీవోతో పంచాయతీ ఎన్నికల్లో పాత రిజర్వేషన్లు 23 శాతం కాకుండా,కేవలం 17 శాతం అమలు జరుగుతుండడం బీసీ రిజర్వేషన్లకు తూట్లు పొడవడమే! పంచాయతీ ఎన్నికల జీవో 46 ను తక్షణమే రద్దు చేసి,ఎన్నికలను నిలుపుదల చేసి,డిసెంబర్ 1 నుండి జరిగే పార్లమెంట్లో బిల్లుల ఆమోదంకై పోరాడాలి! హైద్రాబాద్ విద్యానగర్ లోని అర్.కృష్ణయ్య రాష్ట్ర బీసీ సంఘాల జేఏసీ చైర్మన్ నివాసంలో వారి ఆధ్వర్యంలో ఈ రోజు ఉదయం 11.00 గంటలకు రాష్ట్ర బీసీ సాధికారిత సంఘం నేతలతో కలిసి బీసీ రిజర్వేషన్ల అమల్లో రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు తీరని అన్యాయం చేస్తుందని,చట్టబద్ధంగా,రాజ్యాంగ బద్దంగా బీసీలకు కామారెడ్డి డిక్లరేషన్ లో ఇచ్చిన హామీ మేరకు స్థానిక ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పించాకే ఎన్నికలు జరిపిస్తామని సిఎం రేవంత్ రెడ్డి పలుమార్లు,పలు సందర్భాల్లో ప్రస్తావించి,చివరకు మాట తప్పి 46 జీవోతో 42 శాతం పార్టపర రిజర్వేషన్లతో ఎన్నికలు జరుపుటకు ప్రభుత్వం ఎన్నికలను నిర్వహించడాన్ని తీవ్రంగా ఖండిస్తూ,గతంలో బీసీలకు కల్పించిన 23 శాతం రిజర్వేషన్లు కూడా దక్కడం లేదని,కేవలం బీసీలకు 17 శాతం మాత్రమే రిజర్వేషన్లు అందుతున్నాయని సమావేశంలో బీసీ నేతలు ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. 46 జీవోతో పంచాయతీ ఎన్నికలు జరుపుతుండడం వల్ల ,బీసీ రిజర్వేషన్లకు తూట్లు పడుతున్నాయని,వెంటనే జీవో 46 ను రద్దు చేయాలని,ఎన్నికలను నిలుపుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ,ఇప్పటికే పలు గ్రామాల్లో,మండలాల్లో,జిల్లాల్లో బీసీ జనాభా దామాషాన రిజర్వేషన్లు అమలు జరగడం లేదని,బీసీ రిజర్వేషన్లు తప్పుల తడకగా మారాయని పలువురు ఎన్నికల్లో పోటీ చేసే ఆశావాహులు కోర్టులను ఆశ్రయించడం జరిగిందని,చట్టబద్ధంగా కామారెడ్డి బీసీ డిక్లరేషన్ ప్రకారం బీసీలకు స్థానిక ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పించి తీరాలని ప్రభుత్వాన్ని సమావేశం డిమాండ్ చేసింది.బీసీ రిజర్వేషన్ల అంశంలో ప్రభుత్వం ఇచ్చిన మాట నిలుపుకొనే వరకు బీసీ సంఘాలు సమిష్టిగా ఉద్యమాన్ని నిర్వహించాలని,పోరాటం ఆపేది లేదని సమావేశంలో పాల్గొన్న బీసీ సంఘాల నేతలు, జేఏసీ సంఘాల నేతలు నిర్ణయించారు.సమావేశంలో కొండ దేవయ్య రాష్ట్ర బీసీ జేఏసీ కన్వీనర్,రాష్ట్ర గౌరవ అధ్యక్షులు బీసీ సాధికారిత సంఘం, పొలాస నరేందర్ రాష్ట్ర నేత,ఉమ్మడి కరీంనగర్ జిల్లా బీసీ సాధికారిత సంఘం అధ్యక్షులు ఉత్తర తెలంగాణ, పొలాస వాసు రాష్ట్ర బీసీ సాధికారిత సంఘం కార్యదర్శి,ఆర్.వి.మహేందర్ గ్రేటర్ హైద్రాబాద్ అధ్యక్షులు బీసీ సాధికారిత సంఘం నేతలు తదితరులు పాల్గొన్నారు.

# రామబాణం లెక్క దృఢం!

అయోధ్యలో రామాలయం నిర్మాణ పనులు మంగళవారం జరిగిన ధ్వజారోహణ కార్యక్రమంతో పూర్తయ్యాయి. వేల ఏళ్లు నిలిచేలా ఒక యజ్ఞంలా చేపట్టిన ఈ నిర్మాణంలో దేశంలోని వేర్వేరు ప్రాంతాల నుంచి అత్యుత్తమ సామగ్రిని సేకరించి పూర్తిచేశారు. ఆలయంలో ఏర్పాటు చేసిన కిటికీలను అత్యంత పటిష్టమైన టైటానియంతో రూపొందించారు. హైదరాబాద్లోని మిశ్రధాతు నిగమ్ లిమిటెడ్ (మిధాని) వీటిని ప్రత్యేకంగా తయారు చేసింది. ఒక నిర్మాణంలో టైటానియం వినియోగించడం ఇదే మొదటిసారి. మొత్తం 31 టైటానియం కిటికీలను ఆలయ ప్రదక్షిణ కారిడార్లో అమర్చారు.

# పాపా గారి శ్రీనివాస్ గౌడ్ ని పరామర్శించిన బిఆర్ఎస్ నాయకులు



**మేకార్తి దినపత్రిక నవంబర్ 27 గంభీరావుపేట మండల రిపోర్టర్**
గంభీరావుపేట మండల కేంద్రానికి చెందిన %దీ=ూ% పార్టీ సీనియర్ నాయకుడు పాపగారి శ్రీనివాస్ గౌడ్ నిన్నటి రోజు ఎల్లారెడ్డిపేట నుండి గంభీరావుపేట కు తన బైక్ పై బయలుదేరగా పొన్నాల పల్లె వద్ద ఎదురుగా డీసీఎం వ్యాన్ రావడంతో సైడ్ ఇవ్వడంతో రోడ్డుపై ఉన్నవద్ద కుప్పని ఢీకొని కింద పడిపోవడం జరిగింది వెంటనే ఎల్లారెడ్డిపేట లోని అశ్విని హాస్పిటల్ కు తరలించి వైద్యం చేయించడం జరిగింది ఆయన హాస్పిటల్ నుండి డిశ్చార్జ్ అయినారు అని తెలిసి ఈరోజు వారిని గంభీరావుపేట మండల %దీ=ూ% నాయకులు వారిని తన నివాసంలో కలిసి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకోవడం జరిగింది గంభీరావుపేట మాజీ ఎంపిటిసి ఎగదండి స్వామి నర్మల మాజీ సర్పంచ్ ఎడబోయిన రాజు చేరాల వెంకటస్వామి గౌడ్ ( బట్టి) శంకర్ రవి పాల్గొన్నారు

# శామీర్ పేట గ్రామ మాజీ సర్పంచ్ కి ఘన నివాళులు



**మేకార్తి దినపత్రిక నవంబర్ 27 జనగామ జిల్లా ప్రతినిధి కర్రోల్ల అన్నమ్మ.**
జనగామ మండలం శామీర్ పేట గ్రామ మాజీ సర్పంచ్ బనుక బాలరాజు యాదవ్ దశ దిన కర్మ లో పాల్గొని బాలరాజు గ్రామానికి చేసిన సేవలు కొనియాడిన గ్రామ నాయకులు మరియు కుటుంబ సభ్యులు అదేవిధంగా పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించడం జరిగింది.ఈ కార్యక్రమంలో వారి కుటుంబ సభ్యులతో పాటు జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బనుక శివరాజ్ యాదవ్,సీనియర్ కాంగ్రెస్ నాయకులు సర్వల నర్సింగరావు,గ్రామ పెద్దలు బనుక బిక్షపతి, సాదం జంపన్న,దూడల సంపత్, నానవల చందు, తేజీరు రాజు,బనుక సిద్ధిరాజ్ యాదవ్, బనుక బాలరాజు,పత్తి నరేందర్, ఎస్.కె బషీర్, తాండ్ర ప్రవీణ్, పాండు, నరేందర్,రాజు,సంపత్, జిల్లెల శ్రీనివాస్ ,రవి,రాజు,రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# భారత దేశానికీ దిశ నిర్దేశం చూపింది రాజ్యాంగం మే

**- ప్రజా సంఘాల నాయకులు ఆధ్వర్యంలో**

**మేకార్తి దినపత్రిక నవంబర్ 27**

గజ్వేల్ లోని అంబేద్కర్ విగ్రహానికి పూవ్వుల గజ మాల వేసిన ప్రజా సంఘాల నాయకులు మాల మహానాడు జాతీయ నాయకులు తుమ్మ శ్రీనివాస్. దళిత సంఘాల ఐక్య కార్యాచరణ సమితి, రాష్ట్ర కార్యదర్శి చిప్పల యాదగిరి. ఎమ్మార్పీఎస్ రాష్ట్ర పొలిటికల్ బ్యూరో మైస రాములు. మాల మహానాడు రాష్ట్ర యువజన కార్యదర్శి నీరుడి స్వామి. సిఐటియు జిల్లా అధ్యక్షులు సందబోయిన ఎల్లయ్య. గార్లు మాట్లాడుతూ. 26 నవంబర్ 1949 బాబాసాహేబ్ అంబేద్కర్ గారి ద్వారా రాయబడిన రాజ్యాంగము పార్లమెంట్ లో ప్రవేశ పెట్టి ఆమోదించిన దినము 26 జనవరి 1950 రాజ్యాంగము అమలులోకి



వచ్చిన దినము 26 నవంబర్ 2008 నాడు కేంద్ర ప్రభుత్వము అధికారికంగా ప్రభుత్వ ఉత్తర్వులు ఇచ్చి మొత్తానికి 7 గురిలో 6 గురు బాబాసాహేబ్ ను ఒంటరి చేసి తన మనొబలం దెబ్బతీయాలని చూశారు. కాని ఇక్కడ వున్నది బుద్దుని వారసుడు కాబట్టి ఏమి చేయలేక పోయారు..మొత్తానికి 395 ఆర్టికల్స్, 8 షెడ్యూల్స్, 22 భాగాలతో రాజ్యాంగాన్ని స్వేఛ్చా స్వతంత్రం సమానత్వం, లౌకిక, ప్రజాస్వామ్యం పునాదుల మీద నిలిపి మానవ విలువలకు శాసనం చేశాడు రాజ్యాంగం ఆమోదించిన తర్వాత అంబేద్కర్ మాట్లాడుతూ ఇపుడు మనము కాంట్రడిక్టరి సిచ్యువేషన్ లోకి వెళ్ళబోవుచున్నాము రాజనీతి పరంగా పొలిటికల్ గా మనకు ఓటు అధికారం లభించింది.ఒక మనిషి - ఒక ఓటు ఒక ఓటు - ఒక వాల్యూ అధికారంలోకి వచ్చిన వారు నిజాయితిగా రాజ్యాంగము అమలు చేసి సామాజిక బానిసత్వాన్ని, ఆర్థిక బానిసత్వాన్ని పారదోలాలి అని దిశా నిర్దేశం చేశాడు రాజ్యాంగము ఎలా రాశారు దీనిపై గల్లీ నుండి ఢిల్లీ వరకు చర్చ జరగాలి రాజ్యాంగము వున్నదున్నట్లు అమల్వతుందా రాజ్యాంగము అమలులోకి వచ్చి 67 సంలు గడిచిన సెక్యులర్ పార్టి పేర బ్రాహ్మలే పార్టి పేర బ్రాహ్మలే, కామ్రేడ్స్ పేర బ్రాహ్మలే.ఈ 67 సంల కాలంలో రాజ్యాంగము బ్రాహ్మల చేతిలో వుంది రేసియల్ డిస్క్రిమినేషన్ అమలైంది వీరు రాజ్యాంగాన్ని అమలు చేయకుండా పెయిల్ చేస్తూ వస్తున్నారు ఇది ఆరోపన కాదు 26 జనవరి 2000 లో అప్పటి రాష్ట్రపతి కె.ఆర్.నారాయణ అన్న మాటలు రాజ్యాంగం మనల్ని అసఫలీకృతం చేసిందా మనము రాజ్యాంగాన్ని అసఫలీకృతం చేశామా మనము ఆత్మపరిశీలన చేసుకోవాలి భారత రాజ్యాంగం వర్దిల్లాలి అంబేద్కర్ ఆలోచన నే భారతదేశ నిజమైన జాతీయత అన్నారు. ఈ కార్యక్రమంలో తదితరుల పాల్గొన్నారు.

# కుకునూరు పల్లి విద్యార్థులకు బస్ పాసులను అనుమతించాలి

**- ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు బత్తుల అభిషేక్ భాన**

**మేకార్తి దినపత్రిక నవంబర్ 27**

కుకునూరు పల్లి మండలం లో చదువుతున్న విద్యార్థులకు ఏర్పాటుచేసిన బస్సు పాస్ ను అనుమతించాలని విజ్ఞప్తి చేశారు. భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ సిద్దిపేట జిల్లా కమిటీ రాష్ట్ర ప్రభుత్వాన్ని మరియు డిపో కార్యాలయంలో డిపోలో ఉన్న అధికారులకు వినతి పత్రం అందజేసి అనంతరం వారు మాట్లాడుతూ కుకునూరుపల్లి మండలం మరియు గ్రామం నుండి పై చదువుల నిమిత్తము సిద్దిపేట జిల్లా కేంద్రం లో వస్తున్నా విద్యార్థులకు పాస్ ని అనుమతించక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు కావున బస్ పాస్ ను అనుమతించాలని విజ్ఞప్తి చేయుచున్నాము ఇప్పటికే జిల్లాలో ప్రతి డివిజన్ కంచి ప్రతి మండలం కించి అనేకమంది విద్యార్థిని విద్యార్థులు జిల్లా కేంద్రానికి పై చదువులకి సిద్దిపేట జిల్లా కేంద్రం కి వస్తున్నారు ఇట్లాంటి పరిస్థితులలో బస్సు పాస్ ఉన్న తర్వాత కూడా విద్యార్థులకి మా డిపోకు సంబంధించింది కాదని చెప్పి బస్సు పాస్ అనుమతి చేయకుండా డబ్బులకి టికెట్ ఇస్తున్న పరిస్థితి ఉంది ఈ సమస్యపై వెంటనే డిపో అధికారులు స్పందించి సమస్యని పరిష్కరించాలని కోరుతున్నాం బస్సు పాస్ ఉన్న తర్వాత కూడా రోజువారీగా టికెట్ల కు డబ్బులు తీసుకోవడం ద్వారా విద్యార్థుల తల్లితండ్రుల పై అధిక భారం పడుతుందని ఈ సందర్భంగా వారు




తెలిపారు జిల్లా కేంద్రంలో పై చదువులకై ఎంతోమంది పేద విద్యార్థులు జిల్లా కేంద్రం వస్తున్నారు విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని సమస్య పరిష్కరించాలని వారు ఈ సందర్భంగా కోరారు లేని పక్షాన భారీగా విద్యార్థులతో వారి తల్లిదండ్రుల తో డిపో మేనేజర్ కార్యాలయం ముట్టడిస్తామని సందర్భంగా వారు హెచ్చరించారు అదేవిధంగా రోజువారీగా ఎక్కడికక్కడ బస్సులను అడ్డుకుంటామని ఈ సందర్భంగా వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు కోనేరు ప్రవీణ్ మరియు తాడూరి భరత్ కుమార్, జిల్లా నాయకులు హర్షవర్ధన్ నవదీప్ విద్యార్థులు పాల్గొన్నారు.

# ఇన్ సర్వీస్ టీచర్లకు టెట్ మినహాయించాలని ప్రధానమంత్రి కి టి ఎస్ యు టి ఎఫ్ మెయిల్

**మేకార్తి దినపత్రిక నవంబర్ 27**

సర్వీసులో ఉన్న ఉపాధ్యాయులకు ఉపాధ్యాయ అర్హత పరీక్ష మినహాయింపు ఇవ్వాలని కోరుతూ స్కూల్ టీచర్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (ఎస్టీఎఫ్ఐ) పిలుపు మేరకు టి ఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కమిటీ మరియు అన్ని జిల్లాల కమిటీలు నవంబర్ 25 న ప్రధాన మంత్రికి వినతిపత్రాలు ఈ మెయిల్/ పోస్ట్ ద్వారా పంపే కార్యక్రమంలో భాగంగా టి ఎస్ యు టి ఎఫ్ గజ్వేల్ డివిజన్ కార్యాలయం నుండి టీఎస్ యుటిఎఫ్ జిల్లా నాయకులు ప్రధానమంత్రి గారికి మెయిల్ ద్వారా వినతి పత్రాన్ని పంపారు. మరియు ఈ నెలాఖరులోగా రాష్ట్రంలోని లోక్ సభ, రాజ్యసభ సభ్యులను కలిసి వినతిపత్రాలు



అందజేస్తారని టిఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎస్కే వలి అహ్మద్ తెలిపారు.సుప్రీంకోర్టు తీర్పు వచ్చి రెండు నెలలు గడుస్తున్నా తీర్పుపై సమీక్ష కోసం కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోలేదని, సీనియర్ ఉపాధ్యాయుల ఉద్యోగాలకు రక్షణ కల్పిస్తామనే భరోసా కూడా ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్సీటిఈ నోటిఫికేషన్ ప్రకారమే 2010 ఆగస్టు 23 కు ముందు నియామకం అయిన ఉపాధ్యాయులకు టెట్ అవసరం లేదని పేర్కొన్నందున గత 15 సంవత్సరాలుగా టెట్ వ్రాయాలనే ఆలోచన చేయలేదని, డిఎస్సీ పరీక్ష వ్రాసి ఉపాధ్యాయులుగా ఎంపికైన వారిని సెలబస్ కు సంబంధం లేని అర్హత పరీక్ష వ్రాయాలనడం హాస్యాస్పదమని టిఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు షేక్ వలి అహ్మద్ పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి సీనియర్ టీచర్లకు టెట్ నుండి మినహాయింపునిస్తూ పార్లమెంటు శీతాకాల సమావేశాల్లో చట్టం చేయాలని, అందుకు పార్లమెంటు సభ్యులు అందరూ తమ వంతు కృషి చేయాలని రాష్ట్ర నాయకులు వి. సత్యనారాయణ,రాష్ట్ర కమిటీ సభ్యులు గజ్వేల్ వెంకట్ కిరణ్ డిమాండ్ చేశారు .ఈ కార్యక్రమంలో గజ్వేల్ మండల అధ్యక్షులు టి.శ్రీనివాస్ రెడ్డి , సీనియర్ నాయకులు ఎస్. వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ నిర్మాణాలపై ఉక్కుపాదం





**- పోలీస్ పహార మధ్యన కూల్చవేతలు**

**మేకార్తి దినపత్రిక నవంబర్ 27**

అక్రమ నిర్మాణాలపై రెవెన్యూ అధికారులు ఉక్కుపాదం మోపారు. జవహర్ నగర్ కార్పొరేషన్ పరిధిలోని అక్రమ నిర్మాణాలను కాప్రా తహసీల్దార్ రాజేశ్ ఆధ్వర్యంలో పోలీస్ పహారా మధ్యన బుధవారం సర్వే నెం. 376, 377, 293, 202, 203/1, 710, 421, 812 లో కట్టడాలను జేసిబి తో నేలమట్టం చేశారు. ఈ సందర్భంగా తహసీల్దార్ రాజేశ్ మాట్లాడుతూ.. జవహర్నగర్ కార్పొరేషన్ లోని సర్కారు భూముల్లో ఎలాంటి నిర్మాణాలు చేపట్టరాదని, చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్లు రమేష్, సత్యనారాయణ, జవహర్ నగర్ ఎస్సైలు, పోలీసు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ ఎన్నికల్లో సిపిఎం అభ్యర్థులను గెలిపించండి

**- కలిసి వచ్చే శక్తులతో గ్రామపంచాయతీ ఎన్నికల్లో పోటీ**

**మేకార్తి దినపత్రిక నవంబర్ 27**



త్వరలో రానున్న గ్రామ పంచాయతీ ఎన్నికల్లో సిపిఎం పార్టీ సత్తా చాటుతుందని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు అన్నవరపు కనకయ్య అన్నారు. బుధవారం రోజున మండల కేంద్రంలోని సిపిఎం కార్యాలయంలో జరిగిన పార్టీ మండల కార్యదర్శి వర్గ సభ్యుల సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ రానున్న గ్రామపంచాయతీ ఎన్నికల్లో సిపిఎం పార్టీ సత్తా చాటుతుందని అట్లాగే కలిసివచ్చే రాజకీయ పార్టీలతో పోటీ చేస్తామని , గతంలో సిపిఎం పార్టీ నుండి గెలిచిన ప్రజా ప్రతినిధులు నీతి నిజాయితీతో కూడిన పరిపాలన ప్రజలకు అందించారని అవినీతికి తావు లేనటువంటి పరిపాలన కావాలంటే సిపిఎం అభ్యర్థులను గెలిపించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి ముదిగొండ రాంబాబు,నాయకులు పోడియం వెంకటేశ్వర్లు, గౌరీ నాగేశ్వరరావు మాలోత్ రావుజ,వూకంటి రవికుమార్, నిమ్మల మధు, పాయం అమల పాల్గొన్నారు.

# బంజారా జాతి కోసం నిరంతరం పోరాడుతా

**- ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం జిల్లా అధ్యక్షుడు భుక్యా చందు నాయక్**

**మేకార్తి దినపత్రిక నవంబర్ 27**



బంజారా జాతి అభ్యున్నతి కోసం తాను నిరంతరం పోరాడుతానని ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం జిల్లా అధ్యక్షుడు భుక్యా చందు నాయక్ అన్నారు. బుధవారం పాల్వంచలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నూతనంగా జిల్లా అధ్యక్షుడిగా ఎన్నికైన సందర్భంగా సంఘం నాయకులు చందు నాయక్‌ను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ముందు పలు డిమాండ్లను ఉంచారు. రద్దయిన జీవో స్థానంలో గిరిజనుల కోసం మరొక జీవోను వెంటనే ఇంప్లిమెంట్ చేయాలి. ఐ.టి.డి.ఏ పరిధిలో ఖాళీగా ఉన్న బ్యాక్‌లాగ్ పోస్టులను వెంటనే గిరిజనులతో భర్తీ చేయాలి. తెలంగాణ సాంఘిక సంక్షేమ శాఖలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఉద్యోగుల వేతనాలు పెంచాలి. ఏజెన్సీ ప్రాంతంలోని గిరిజనులకు ఆర్.ఓ.ఎఫ్.ఆర్ కింద పోడు భూములకు పట్టాదారు పాసుపుస్తకాలు అందించి, వారికి రైతుబంధు/రైతు భరోసా వంటి పథకాలు వర్తింపజేయాలి అన్నారు. ఈ కార్యక్రమంలో సేవలాల్ సేన జిల్లా అధ్యక్షులు భద్రు నాయక్, జగదాంబ సేన రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు తేజావత్ రాములు నాయక్, యువసేన జిల్లా అధ్యక్షులు భరత్, విద్యార్థి విభాగం నాయకులు రాములు నాయక్, సేవలాల్ సేన నాయకులు పరమేష్ నాయక్, సుజాత,శృతి, వెంకన్న, సభావాత్ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవం

**- ప్రగతి ఫౌండేషన్, ప్రగతి ఒకేషనల్ జూనియర్ కాలేజీ విద్యార్థులకు ర్యాలీ**

**మేకార్తి దినపత్రిక నవంబర్ 27**



భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం ప్రగతి ఫౌండెషన్ మరియు ప్రగతి వొకేషనల్ జూనియర్ కాలేజీ ఆధ్వర్యంలో ప్రగతి కాలేజి విద్యార్థులతో ర్యాలి నిర్వహించి, స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో గల అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి విద్యార్థులతో, పట్టణ ప్రముఖులతో మరియు ప్రజలచేత రాజ్యాంగ పీఠికను చదివించడం జరిగింది. అలాగే ప్రగతి సెంట్రల్ స్కూల్ లో "మాక్ పోలింగ్" ను నిర్వహించి, ఎన్నికల పైన మరియు ఓటింగ్ విధానం పైన అవగాహన కల్పించడం జరిగింది. మంజీరా కాన్సెప్ట్ స్కూల్ లో కూడా విద్యార్థులకు వ్యాస రచన, డ్రాయింగ్ మరియు ఉపన్యాస పోటీలు నిర్వహించి బహుమతులను అందించడం జరిగింది. అంతేకాకుండా విద్యార్థులందరికి ప్రాథమిక హక్కులపైన, ప్రాథమిక విధులపైన అవగాహన కల్పించడం జరిగింది.ఈ కార్యక్రమంలో విద్యార్థులతో పాటు కరస్పాండెంట్ అంబదాస్ , కాలేజి ప్రిన్సిపాల్ చౌదరి, లెక్చరర్లు, పాఠశాల ఉపాధ్యాయ బృందం పాల్గొనడం జరిగింది.

# పంచాయతీ ఎన్నికల్లో సిపిఐ (ఎం) పార్టీ సత్తా చాటాలి : కే. పుల్లయ్య

**మేకార్తి దినపత్రిక నవంబర్ 27**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట మండలం రానున్న పంచాయతీ ఎన్నికల్లో పార్టీ ఆధిపత్యం ఉన్న పంచాయతీలలో అభ్యర్థులను గెలిపించి సిపిఐ(ఎం) సత్తా చాటాలని జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు కే. పుల్లయ్య పిలుపునిచ్చారు. మండల కార్యదర్శి వర్గ సభ్యుడు ముళ్ళగిరి గంగరాజు అధ్యక్షతన బుధవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రజాస్వామ్య రక్షణకు వామపక్ష ఐక్యతే మార్గమని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# డి సి సి అధ్యక్షురాలిగా ఎన్నికైన ఆకాంక్షరెడ్డికి బ్రాహ్మణ సేవా సంఘ సమాఖ్య అభినందనలు

**– మాజీ డీసీసీ అధ్యక్షులు నర్సారెడ్డి నీ సత్కరించిన నాయకులు**

**మేకార్తి దినపత్రిక నవంబర్ 27**



సిద్ధిపేట జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలిగా ఇటీవలే ఎన్నికైన తూంకుంట ఆకాంక్షరెడ్డి , అలాగే మాజీ డీసీసీ అధ్యక్షులు నర్సారెడ్డి ని వారి స్వగృహంలో కలిసి గజ్వేల్ డివిజన్ బ్రాహ్మణ సేవా సంఘ సమాఖ్య నాయకులు శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘ అధ్యక్షులు దేశపతి శంకర శర్మ, ప్రధాన కార్యదర్శి రేబల్లి రవీందర్ రావు, ఉపాధ్యక్షులు రాయారావు విశ్వేశ్వర్ రావు, న్యాయ సలహాదారు %ఒ% ఏ.జి.పీ అష్టకాల కిరణ్, సాగర్ రావు, దేవునూరి రాజేశ్వర్, అక్కారం మధుసూధన్ రావు తదితరులు పాల్గొన్నారు.

# రష్యా ప్రొపెసర్‌లకు రామకోటి సన్మానం

**– భక్తి పాటలు తెలుగులో పాడి వినిపించిన విదేశీయులు**
**– నేడు ప్రపంచ దేశాలుహిందూ ధర్మాన్ని గౌరవిస్తున్నాయి**
**– రష్యా ప్రొపెసర్ లచే రామ నామాన్ని పలిఖించిన**
**– భక్తిరత్న జాతీయ అవార్డు గ్రహీత రామకోటి రామరాజు**

**మేకార్తి దినపత్రిక నవంబర్ 27**



రష్యా దేశస్తులైన ఏ ఐ ప్రొపెసర్స్ అంద్రి, లూభ, అలీనా మన దేశ సాంస్కృతిక సాంప్రదాలను తిలకించారు హిందూ దేవుళ్ళ మీద వారికి అమితమైన ప్రేమను చూపించారు. పద్మశాలి సంఘంలో చేనేత వస్త్రాలను సందర్శించారు, సత్యసాయి దేవాలయాన్ని దర్శించుకొని స్వయంగా మహాశివుని స్తోత్రాలు, భక్తి పాటలు తెలుగులో పారాయణం చేశారు. హిందూ సాంప్రదాయ పద్ధతిలో అందరికీ నమస్కారాలు చేశారు. వారికి భారతదేశం మీద ఉన్న అపారమైన భక్తికి గాను సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణంలోని శ్రీరామకోటి భక్త సమాజం ధార్మిక సేవా సంస్థ వ్యవస్థాపక, అధ్యక్షులు భక్తిరత్న జాతీయ అవార్డు గ్రహీత రామకోటి రామరాజు బుధవారం సత్యసాయి మందిరంలో వారికీ శాలువా కప్పి సీతారాముల ఫొటోలు అందజేసి రామనామం గురించి తెలియజేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా రామకోటి రామరాజు మాట్లాడుతూ నేడు మన హిందూ హైదవ ధర్మాన్ని ప్రపంచ దేశాలు గౌరవిస్తున్నాయన్నారు. సంస్కృతి సంప్రదాయాలకు భారతదేశం పుట్టినిల్లు అన్నారు. భగవంతుని మీద ఉన్న భక్తితోనే మేము హిందూ దేవుళ్ళ శ్లోకాలు తెలుగులో నేర్చుకున్నామని రష్యాన్ లు తెలిపడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ గాడిపల్లి భాస్కర్, పద్మశాలి సంఘం అధ్యక్షులు బొల్లిబోతుల దేవదాసు, ఉపాధ్యక్షులు కోట కిషోర్, ప్రధాన కార్యదర్శి గాడిపల్లి ఎల్లం రాజు, కోశాధికారి దేవసాని హనుమాన్ దాస్, యువజన సంఘం జిల్లా అధ్యక్షులు గాడిపల్లి అనూప్, గజ్వేల్ ప్రజ్ఞాపూర్ యువజన అధ్యక్షులు తలకొక్కుల ప్రేమ్ కుమార్, జిల్లా ప్రచార కార్యదర్శి గాడిపల్లి బలరాం, సాయిబాబా కన్వీనర్ చెలిమేటి వెంకటేశం, హనుమాన్ల నాగరాజు నేత, దేవసాని వాసుదేవు, బత్తిని నరేష్, శేర్ల సుధాకర్, గుండు మల్లేశం శుభాష్ చంద్రబోస్, తదితరులు పాల్గొన్నారు.

# నంగునూరు సత్యనారాయణకు బ్రాహ్మణ సేవా సంఘ సమాఖ్య ఘన సన్మానం

**– కొమరవెల్లి మల్లికార్జున స్వామి దేవస్థాన డైరెక్టర్‌గా ఎన్నిక**

**మేకార్తి దినపత్రిక నవంబర్ 27**



కొమరవెల్లి మల్లికార్జున స్వామి దేవస్థాన డైరెక్టర్‌గా ఇటీవల ఎన్నికైన శ్రీ నంగునూరు సత్యనారాయణ ని గజ్వేల్ డివిజన్ బ్రాహ్మణ సేవా సంఘ సమాఖ్య తరపున శాలువాతో సన్మానించి అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు దేశపతి శంకర్ శర్మ, కార్యదర్శి రేపల్లి నవీంధరావ్, ఉపాధ్యక్షుడు రాయరావు విశ్వేశ్వరరావు, అష్టకాల కిరణ్, సాగర్ రావు, జి.పి. దేవునూరి రాజేశ్వర్, అకారం మధుసూడన్ రావు, జాలిగామ సుదాకర్ రావు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ రామ్ ఫైనాన్స్ లిమిటెడ్ నూతన ఆఫీస్ ప్రారంభోత్సవం



**మేకార్తి దినపత్రిక నవంబర్ 27**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట పట్టణకేంద్రంలో శ్రీ రామ్ ఫైనాన్స్ లిమిటెడ్ ప్రారంభోత్సవం జరిగింది. ఈ కార్యక్రమంలో అశ్వారావుపేట ప్రజలు మరియు వర్తక వ్యాపారులు, శ్రీ రామ్ ఫైనాన్స్ సంబంధించి ఖమ్మం ఏజిఎమ్ రాజకుమార్, కిరణ్ కుమార్, డివిజనల్ మేనేజర్ శ్రీనివాసరావు, సైదులు, బ్రాంచ్ మేనేజర్ పి రమేష్, నాగేశ్వరరావు మరియు ఏవో రాంబాబు, సిబ్బంది పాల్గొన్నారు.

# రాజ్యాంగ పరిరక్షణ పౌరుల ప్రాధమిక విధి...

**– దళిత సంఘాల అధ్వర్యంలో గజ్వేల్‌లో రాజ్యాంగ దినోత్సవం.**

**మేకార్తి దినపత్రిక నవంబర్ 27**




ప్రజలందరికీ న్యాయం, స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వాలను అందిస్తూ రూపొందించబడిన మన భారత రాజ్యాంగం 1949, నవంబర్ 26 న ఆమోదించబడిన సందర్భంగా బుధవారం నాడు గజ్వేల్ లో దళిత సంఘాల అధ్వర్యంలో రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.సినియర్ దళిత సంఘాల నాయకులు అటుకూరి రాములు ,మ్మార్పిఎస్ రాష్ట్ర నాయకులు పొన్నాల కుమార్ ,మాలమహనాడు జాతీయ నాయకులు తుమ్మ శ్రీనువాస్ ,డిబిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి దాసరి ఏగొండ స్వామి,మాలమహనాడు యువజన రాష్ట్ర నాయకులు నీరుడి స్వామి మాట్లాడుతూ భారత ప్రజాస్వామ్య వ్యవస్థకు ఆధారమైన రాజ్యాంగాన్ని ప్రతి భారత పౌరుడు గౌరవించి పరిరక్షించాలన్నారు.రాజ్యాంగాన్ని మనకు అందించిన మహానుభావులను, ముఖ్యంగా రాజ్యాంగ నిర్మాతగా ప్రసిద్ధి చెందిన డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ గారిని ఈ సందర్భంగా గౌరవంతో స్మరించుకోవాలన్నారు.ఆయన నాయకత్వంలో 2 సంవత్సరాల 11 నెలలు 18 రోజుల పాటు సాగిన కృషి ఫలితంగా ప్రపంచంలోనే అత్యుత్తమమైన, సమగ్రమైన రాజ్యాంగం మన దేశానికి సిద్ధమైందన్నారు.దేశ అభివృద్ధి కోసం చట్టాలను గౌరవించడం, ప్రజాస్వామ్య విలువలను నిలబెట్టడం, రాజ్యాంగంలోని విధులను ఆచరణలో పెట్టడం ప్రతి పౌరుడి ధర్మమన్నారు. ఈ కార్యక్రమంలో టి అర్ పి నాయకులు నర్సింగరావు, ప్రవిణ్ తదితరులు పాల్గొన్నారు.

# భారత రాజ్యాంగ దినోత్సవ ఉత్సవాలు

**ఏఐ ఎస్ ఎస్ డి రాష్ట్ర ఉప అధ్యక్షుడు**
**దళిత రత్న భారతసాయమొల్ల నర్సింగ్ రాజ్**

**మేకార్తి దినపత్రిక నవంబర్ 27**



సంగారెడ్డి జిల్లా హత్నూర మండలం గుండ్ల మాచ్ నూర్ గ్రామంలో భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆల్ ఇండియా సమతా సైనిక్ దళ్ ఆధ్వర్యంలోనవంబర్ 26 బుధవారం ఉదయం 10:00గంటలకు అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం దళిత రత్న సాయమొల్ల నర్సింగ్ రాజ్ రాష్ట్ర ఉపా అధ్యక్షుడు మాట్లాడుతూ భారతదేశానికి రాజ్యాంగం ఆమోదం ద్వారా దేశ ప్రజలకు రాజకీయ, పరిపాలన పరంగా అనేక హక్కులు కల్పించబడ్డాయని, స్వాతంత్రానికి పూర్వం దేశ ప్రజలకు వలస పాలకుల రాజరికపు పాలకుల పాలనలో కేవలం పాలకులు చెప్పిందే అమలయ్యేదని, భారత రాజ్యాంగం ఆమోదం ద్వారా దేశంలోని కోట్లాది మంది ప్రజలకు విద్యా, వైద్యం, అనేక రకాల అనేక రకాల సదుపాయాలు హక్కుగా పొందే అవకాశంతో పాటు పరిపాలన, రాజకీయ, సామాజిక,ఆర్థిక హక్కులు ప్రజలకు భారత రాజ్యాంగం ఆమోదం ద్వారా రాజ్యాంగ నిర్మాత దేశ ప్రజలకు కల్పించారన్నారు. భారత రాజ్యాంగం నిర్మాణంలో అంబేద్కర్ పాత్ర మరువలేనిదని అన్నారు.ఈ కార్యక్రమంలోనాయకులు మాజి అధ్యక్షుడు కృష్ణ, గోరెమియా, మహాద్ రైమన్,మన్నే శంకరయ్య, అంజయ్య, మాలేషం,డప్పు రాజు, మొండి ఎల్లేష్,మక్కల నర్సిములు,తమలి యాదగిరి, సుంచు శ్రీనివాస్ తదితరులు పాలుగోన్నారు.

# కూకట్ పల్లి ప్రెస్ క్లబ్ లో ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవం

**రాజ్యాంగ విలువలను కాపాడటం**
**ప్రతి పౌరుడి బాధ్యత ఎర్ర యాకన్న**



**మేకార్తి దినపత్రిక నవంబర్ 27**

భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం కూకట్పల్లి ఉమ్మడి ప్రెస్ క్లబ్‌లో ఘనంగా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ఎర్ర యాకన్న అధ్యక్షత వహించారు. రాజ్యాంగ నిర్మాత, భారత మహా రత్నుడు, భారత ప్రజాస్వామ్యానికి శిల్పి డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు ఎర్ర యాకన్న మాట్లాడుతూ, “భారత రాజ్యాంగం మనందరికీ సమానత్వం, స్వేచ్ఛ, సోదరభావం, న్యాయం అనే ప్రాథమిక హక్కులను ప్రసాదించిన గొప్ప పత్రం. భారత గణతంత్రాన్ని ప్రపంచంలో అత్యుత్తమ ప్రజాస్వామ్యంగా నిలబెట్టడానికి రాజ్యాంగం బలమైన పునాది” అని పేర్కొన్నారు. రాజ్యాంగ విలువలను కాపాడటం ప్రతి పౌరుడి బాధ్యత అని తెలిపారు. ప్రజాస్వామ్యం బలోపేతం కావాలంటే యువత రాజ్యాంగాన్ని తెలుసుకోవాలని, సమాజంలో ఉన్న వివక్ష, అసమానతలను నిర్మూలించేందుకు ప్రతి ఒక్కరూ చైతన్యవంతులవ్వాలని పిలుపునిచ్చారు. దేశ అభివృద్ధిలో మీడియా పాత్ర ఎంతో ముఖ్యమని, నిజాయితీతో ప్రజలకు వాస్తవాలు తెలియజేయడం పత్రిక ధర్మమని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ కోశాధికారి నగేష్, సాంస్కృతిక శాఖ కార్యదర్శి రంజిత్ ముదిరాజు, జాయింట్ సెక్రెటరీ అంజిబాబు, సుజాత, సభ్యులు బబ్బికాంత్, అనిల్ కిషోర్, శివ కుమార్, రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# కార్మిక కోడులను వెంటనే రద్దు చేయాలి

**– ప్రజా సంఘాల ఆధ్వర్యంలో గజ్వేల్ అంబేద్కర్ విగ్రహం ముందు నిరసన**
**– దళిత సంఘాల ఐక్య కార్యాచరణ సమితి రాష్ట్ర కార్యదర్శి చిప్పల యాదగిరి మాట్లాడుతూ**

**మేకార్తి దినపత్రిక నవంబర్ 27**



కేంద్ర ప్రభుత్వం వెంటనే కార్మిక కోడు లను రద్దు చేయాలని, రైతు వ్యతిరేక చర్యలు మానుకోవాలని లేనిచోప్రజా సంఘాలతో దేశవ్యాప్త ఉద్యమం తీవ్రతం చేస్తామని అన్నారు నరేంద్ర మోడీ ప్రభుత్వం అంబానీ అదాని ఆస్తులు పెంచడం కోసం కార్మిక రైతాంగ వ్యతిరేక చర్యలు పాల్పడుతుందని అన్నారు అలాగే సీఐటీయూ జిల్లా అధ్యక్షులు సందబోయినా ఎల్లయ్య మాట్లాడుతూ దేశంలో ఉన్నటువంటి భారత కార్మిక వర్గాన్ని బానిసలుగా మార్చే విధంగా 29 కార్మిక చట్టాల రద్దుచేసి నాలుగు లేబర్ కోడులు రూపొందించడం చేసి ఈ కోడ్లవల్ల కార్మికుల ఉపాధికి కరువైవుతుందని అన్నారు పరిశ్రమలలో ప్రమాదాలు పెరుగుతాయని కనీస వేతనాలు, ఆరోగ్యం భద్రత సంక్షేమ పథకాలు నిర్వీర్యం అవుతాయని పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను రద్దు చేసి12 గంటల పని, రాత్రి వేళలో మహిళలు పనిచేయడం, అనేక రూపంలో కార్మిక శ్రమ దోపిడీ పెరుగుతుందని అన్నారు ఫిక్స్ టైం ఎంప్లాయిమెంట్ పేరుతో ఉపాధి కల్పించడంతో శాశ్వత ఉద్యోగ భద్రత లేదని అన్నారు. విద్యుత్సవరణ చట్టంతో సబ్సిడీలు ఉచిత విద్యుత్ పోతాయని ఉపాధి కూలీలకు ఆన్లైన్ విధానం పెట్టడం వల్ల పని దినాలు తగ్గుతున్నాయని రైతులకు మద్దతు ధర కల్పించడం లేదని పత్తి కొనుగోలులో అనేక ఆంక్షలు పెట్టి రైతులను మోసం చేస్తున్నారని అన్నారు ఈ కార్యక్రమంలో జాతీయ నాయకులు తుమ్మ శ్రీనివాస్, యమ్ ఆర్ పీయస్ రాష్ట్ర పొలిట్ బ్యూరో సభ్యులు మైసా రాములు, మాల మహానాడు రాష్ట్ర నాయకులు నిరుడి స్వామీ జిల్లా ఉపాధ్యక్షులు బండ్ల స్వామి, రంగారెడ్డి,రాజు, కనుకయ్య, యాదగిరి, కుమార్, రాజులు శేఖర్ రెడ్డి, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ చీరల పంపిణీ

**మేకార్తి దినపత్రిక నవంబర్ 27**



మండల పరిధిలోని మూకమామిడి గ్రామపంచాయితీ లో ఇందిరామహిళ శక్తి పథకం ద్వారా డ్వాక్రా మహిళలందరికీ ఇందిరమ్మ ఉచిత చీరల పంపిణీ కార్యక్రమం మొగరాలగుప్ప గ్రామంలో గ్రామపంచాయతీ కార్యదర్శి శ్రీనివాసరావు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు కోంద్రు ప్రసాద్ చీరల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని చీరలు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు కోంద్రు ప్రసాద్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం మహిళా అభ్యున్నతికి పెద్దపీఠ వేస్తుదని హితాబు పలికారు. అర్హులైన వారందరికీ కాంగ్రెస్ ప్రభుత్వం పథకాలు అన్ని అందుతాయి, డ్వాక్రా గ్రూపుల ద్వారా మహిళలకు వడ్డీ లేని రుణాలు అందిస్తున్న సందర్భంగా తెలంగాణ మహిళలు అందరూ రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి రుణపడి ఉంటారని తెలియజేశారు. అలాగే రెండో విడతలో 18 సంవత్సరాలు నిండిన తెలంగాణ రాష్ట్ర ప్రతి ఇంటి ఆడబిడ్డలకు కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న ఇందిరమ్మ చీరలు అందుతాయి అని తెలియపరిచారు. ఎమ్మెల్యే జారే ఆదినారాయణ ఆదేశానుసారంగా ఇందిరా మహిళా శక్తి చీరలు పంపిణీ చేయడం జరిగింది అని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో డ్వాక్రా మహిళా గ్రూపుల గ్రామ దీపిక సోయం కృష్ణకుమారి, డ్వాక్రా గ్రూపుల లీడర్లు,గ్రూపు సభ్యులు గ్రామ మహిళలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.



# ఎన్నో పోరాటాలు చేశా!

సినిమా ఇండస్ట్రీలో కొనసాగాలంటే పురుషాహంకారాన్ని ఎదుర్కోవాల్సి ఉంటుందని, ఈ విషయంలో తాను ఎన్నో పోరాటాలు చేశానని జాన్వీ కపూర్ వెల్లడించారు. 'టూ మచ్ విత్ కాజోల్ అండ్ ట్వింకిల్' టాక్ షోలో సినిమా ఇండస్ట్రీలో తాను ఎదుర్కొన్న కొన్ని సమస్యలపై జాన్వీ కపూర్ చేసిన వ్యాఖ్యలు చర్చనీయాంశమయ్యాయి. "ఫిల్మీ బ్యాక్‌గ్రౌండ్ ఉన్న ఫ్యామిలీ నుంచే నేను ఇండస్ట్రీకి వచ్చినప్పటికీ.. ఇక్కడికి వచ్చాకే కొన్ని కొత్త విషయాలు నేర్చుకున్నాను. సినిమా ఇండస్ట్రీలో రాణించాలంటే పురుషాహంకారాన్ని ఎదుర్కోవాలి. ఈ విషయంలో ఎన్నో పోరాటాలు చేశాను. నలుగురు మహిళలు ఉన్న ప్రదేశంలో నా అభిప్రాయాన్ని ధైర్యంగా చెప్పగలను. అదే ప్రదేశంలో నలుగురు పురుషులు ఉంటే మాత్రం నా అభిప్రాయాన్ని నేను స్వేచ్ఛగా చెప్పలేక పోతున్నాను. ఎందుకంటే వారు నొచ్చుకోకుండా చె ప్పాలి. ఇందుకు చాలా నేర్పు కావాలి. ఒక్కోసా రి మనల్ని మనం తక్కువ చేసుకోవాలి. కొన్నిసార్లు మనకు నచ్చని విషయాలను నచ్చలేదని స్ట్రయిట్‌గా చెప్పకుండా నాకు అర్థం కావడం లేదు అని చెప్పుకోవాల్సిన పరిస్థితులు వచ్చాయి. కొన్నిసార్లు మౌనంగా ఉండి పోవాల్సి వచ్చింది. ఇలా ఎన్నో రాజకీయాలను ఎదుర్కొన్నాను" అని చెప్పుకొచ్చారు జాన్వీ కపూర్. ఈ షోకు ఓ వ్యాఖ్యాతగా ఉన్న ట్వింకిల్ ఖన్నా కూడా జాన్వీ కపూర్ మాటలను స పోర్ట్ చేస్తూ, 1990 సమయంలో తాను ఈ తరహా పరిస్థితులను ఫేస్ చేశానని చె ప్పారు.


# ఓటీటీలోకి 'డ్యూడ్' సినిమా!




లవ్ టుడే, డ్రాగన్ లాంటి డబ్బింగ్ సినిమాలతో తెలుగు ప్రేక్షకులకు దగ్గరైన తమిళ నటుడు ప్రదీప్ రంగనాథన్. ఇతడి నుంచి వచ్చిన లేటెస్ట్ మూవీ 'డ్యూడ్'. దీపావళి సందర్భంగా గత నెలలో థియేటర్లలోకి వచ్చింది. మిక్సడ్ టాక్ తెచ్చుకున్నప్పటికీ రూ.100 కోట్లకు పైగా గ్రాస్ వసూళ్లు సాధించినట్లు నిర్మాతలు ప్రకటించారు. అలాంటిది ఇప్పుడీ చిత్రం ఓటీటీలోకి వచ్చేందుకు సిద్ధమైపోయిందట. ఈ మేరకు డేట్ వైరల్ అవుతోంది. 'డ్యూడ్' చిత్రంలో ప్రదీప్ రంగనాథన్, మమిత బైజు జంటగా నటించారు. శరత్ కుమార్ కీలక పాత్ర పోషించారు. పరువు హత్యల బ్యాక్ డ్రాప్ స్టోరీతో తీసిన ఈ చిత్రంలో ఆర్య సినిమా పోలికలు ఉన్నాయని చెప్పి సోషల్ మీడియాలో టాక్ వినిపించింది. దర్శకుడు కూడా ప్రమోషన్స్‌లో మాట్లాడుతూ.. ఈ కథకు ఆర్య-2 సినిమా స్ఫూర్తి అన్నట్లు చెప్పుకొచ్చాడు. ఇప్పుడీ మూవీ.. నవంబరు 14 నుంచి నెట్‌ఫ్లిక్స్‌లోకి రానుందని సమాచారం. విడుదలకు ముందు 'డ్యూడ్' ఓటీటీ హక్కుల డీల్ జరిగిపోయింది. థియేటర్లలో రిలీజైన నాలుగు వారాల తర్వాత స్ట్రీమింగ్ చేసేలా ఒప్పందం కుదుర్చుకున్నారట. ఈ క్రమంలోనే ఈనెల 14 నుంచి సినిమాని స్ట్రీమింగ్ చేసే అవకాశముంది. తెలుగు, తమిళ భాషలతో పాటు మిగతా దక్షిణాది భాషల్లోనూ అందుబాటులోకి రావొచ్చు. 'డ్యూడ్' విషయానికొస్తే.. గగన్ (ప్రదీప్ రంగనాథన్).. ఆముద(నేహాశెట్టి)ని ఇష్టపడతాడు. కానీ ఆమె మరొకరిని పెళ్లి చేసుకుంటుంది. మరోవైపు మేనమామ కూతురు కుందన (మమిత బైజు)కి చిన్నప్పటినుంచి గగన్ అంటే ఇష్టం. కానీ గగన్‌కి ఎలాంటి ఫీలింగ్స్ ఉండవు. కుందన పెళ్లి ప్రపోజల్ తెచ్చినా రిజెక్ట్ చేస్తాడు. ఆ బాధలో పార్థు(హృదయ్)ని కుందన ఇష్టపడుతుంది. కానీ అనుకోని పరిస్థితుల్లో కుందన, గగన్‌కి పెళ్లవుతుంది. కానీ ఆమె మనసులో పార్థు ఉన్నాడని గగన్‌కి తెలుసు. దీంతో కుందన, ఆమె ప్రియుడిని కలిపే పనిలో ఉంటాడు. చివరకు ఏమైందనేదే మిగతా స్టోరీ.

# షారుక్ ఖాన్ ఫిల్మ్ ఫెస్టివల్

బర్త్ డేకి ఫ్యాన్స్‌కు స్పెషల్ ట్రీట్ ప్లాన్ చేశారు షారుక్ ఖాన్. నవంబరు 2న షారుక్ 60వ బర్త్ డే. ఈ సందర్భంగా 'షారుక్ ఖాన్ ఫిల్మ్ ఫెస్టివల్' పేరిట షారుక్ నటించిన కొన్ని సూపర్‌హిట్ సినిమాలు ఈ నెల 31 నుంచి థియేటర్స్‌లో ప్రదర్శితం కానున్నాయి. "అక్టోబరు 31న ఈ ఫిల్మ్ ఫెస్టివల్ ప్రారంభం అవుతుంది. 'దిల్ సే, దేవ్‌దాస్, మై హూ నా, ఓం శాంతి ఓం, చెన్నై ఎక్స్‌ప్రెస్'... ఇలా నా కెరీర్‌లోని కొన్ని సూపర్‌హిట్ సినిమాలు థియేటర్స్‌లో మళ్లీ ప్రదర్శితం కానున్నాయి. ఈ సినిమాల్లోని మనిషి (తనను తాను ఉద్దేశించి) మారలేదు. జస్ట్ హెయిర్ మాత్రం మారింది. ఇంకాస్త అందంగా తయారయ్యాడు. పీవీఆర్ ఐనాక్స్ అసోసియేషన్‌తో భారతదేశంలోని కొన్ని థియేటర్స్‌లో మాత్రమే ఈ సినిమాలు ప్రదర్శితం అవుతాయి. నార్త్ అమెరికా, యూకే, ఆస్ట్రేలియా, న్యూజిల్యాండ్, యూరప్ దేశాల్లో వైఆర్ఎఫ్ (యశ్‌రాజ్ ఫిల్మ్స్) సంస్థ ఈ సినిమాలను రిలీజ్ చేస్తోంది" అని షారుక్ పేర్కొన్నారు. అక్టోబరు 31న ప్రారంభమయ్యే ఈ ఫిల్మ్ ఫెస్టివల్ నవంబరు 14 వరకు కొనసాగుతుందట. ఇదిలా ఉంటే... ప్రస్తుతం 'కింగ్' సినిమాతో షారుక్ బిజీగా ఉన్నారు. ఈ చిత్రంతో ద్వారా కుమార్తె సుహానా నటిగా పరిచయం కానున్నారు.



# ఇండియాలో అవతార్ ఈవెంట్



'అవతార్' ఫ్రాంచైజీ నుంచి రానున్న తాజా చిత్రం 'అవతార్: ఫైర్ అండ్ యాష్' . సామ్ వర్తింగ్టన్, జో సాల్డానా, సిగోర్నీ వీవర్, స్టీఫెన్ లాంగ్, ఊనా చాప్లిన్, కేట్ విన్స్లెట్ ఈ చిత్రంలోని ప్రధాన తారాగణంగా నటించగా, క్లిఫ్ కర్టిస్, డేవిడ్ థెవ్లిస్ ఇతర కీలక పాత్రల్లో నటించారు. జేమ్స్ కామెరూన్, జాన్ లాండౌ నిర్మించిన ఈ సినిమా డిసెంబరు 19న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. ఈ సినిమా ఇంగ్లిష్‌తో పాటు కొన్ని భారతీయ భాషల్లోనూ విడుదల కానుంది. తెలుగులో కూడా విడుదలవుతోంది. కాగా, ఈ 'అవతార్: ఫైర్ అండ్ యాష్'కు సంబంధించి ఇండియాలో ఓ పెద్ద ఈవెంట్‌ను ప్లాన్ చేస్తారట మేకర్స్. మరోవైపు ఇండి యాలో 'అవతార్: ఫైర్ అండ్ యాష్' సినిమా ప్రదర్శితం కానున్న థియేటర్స్‌లో 'అవతార్' ఫ్రాంచైజీ సినిమా అభిమానులు కొందరు 'అవతార్' సినిమా లోగోను దీపాల రూపంలో వెలిగించి, హ్యాపీ ఫీలయ్యారు. ఇక 2009లో వచ్చిన 'అవతార్', 2022లో వచ్చిన 'అవతార్ 2 (అవతార్: ది వే ఆఫ్ వాటర్) ప్రేక్షకులను మెప్పించి, రికార్డు స్థాయి వసూళ్లను సాధించిన సంగతి గుర్తుండే ఉంటుంది. ఇప్పుడు 'అవతార్ 3' రానుంది. అలాగే 'అవతార్ 4, అవతార్ 5' చిత్రాలూ ప్రేక్షకుల ముందుకు రానున. విషయాని. దర.కుడు జేమ్. కామెరూన్ కనా.ర్. చేసిన విషయం తెలిసిందే.



# అభిమానులకు అంకితం

ప్రతిష్టాత్మక అవార్డ్‌ను తన అభిమానులకు అంకితమిస్తున్నానని అల్లు అర్జున్ ట్వీట్ చేశారు. ఇలాంటి ?అరుదైన గౌరవమిచ్చినందుకు ధన్యవాదాలు తెలిపారు. ఈ ఏడాది అవార్డులు పొందిన వారికి హృదయపూర్వక అభినందనలు చెబుతూ ఐకాన్ స్టార్ ట్వీట్ చేశారు. 2024 ఏడాదిగానూ ప్రకటించిన దాదాసాహెబ్ ఫాల్కే ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్ ?అవార్డులను తాజాగా ప్రకటించారు. ఈ ప్రతిష్టాత్మక అవార్డుల్లో మోస్ట్ వర్సటైల్ యాక్టర్ ఆఫ్ ది ఇయర్‌గా ఎంపికయ్యారు. అంతేకాకుండా పుష్ప-2 మూవీకి గానూ ఉత్తమ సంగీత దర్శకుడిగా దేవీశ్రీ ప్రసాద్ అవార్డ్ దక్కించుకున్నారు. ఈ అవార్డ్స్‌లో ప్రభాస్ నటించిన కల్కి 2898 ఏడీ సినిమా సత్తా చాటింది. దాదా సాహెబ్ ఫాల్కే ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్ -2025లో ఫిల్మ్ ఆఫ్ ది ఇయర్‌గా నిలిచింది. గతేడాది విడుదలై ప్రేక్షకుల్ని భయంతో పరుగులు పెట్టించిన శ్రద్ధాకపూర్ మూవీ స్త్రీ- 2 ఉత్తమ చిత్రంగా అవార్డును దక్కించుకుంది. దాదాసాహెబ్ ఫాల్కే ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్ అవార్డ్స్‌లో ఉత్తమ నటీనటులుగా కార్తీక్ ఆర్యన్, కృతి సనన్ నిలిచారు. చందు ఛాంపియన్ చిత్రానికి గానూ ఉత్తమ దర్శకుడిగా కబీర్ ఖాన్, ప్రొడ్యూసర్ ఆఫ్ ది ఇయర్‌గా దినేశ్ విజన్ అవార్డులు సొంతం చేసుకున్నారు. క్రిటిక్స్ విభాగంలో ఉత్తమ చిత్రంగా లాపతా లేడీస్, ఉత్తమ నటీనటులుగా విక్రాంత్ మాస్సే, నితాన్షీ గోయెల్ అవార్డులు దక్కించుకున్నారు. ఆర్టిస్ట్ ఆఫ్ ది ఇయర్‌గా ఏఆర్ రెహమాన్ నిలిచారు.

# బాలీవుడ్ ఎంట్రీ?

తమిళ హీరో శివ కార్తికేయన్ బాలీవుడ్ ఎంట్రీ దాదాపు ఖరారు అయిందనే టాక్ తెరపైకొచ్చింది. 'దేవదాస్, రామ్‌లీల, పద్మావత్' వంటి సూపర్‌హిట్ సినిమాలను తెరకెక్కించిన బాలీవుడ్ ప్రముఖ దర్శకుడు సంజయ్ లీలా భన్సాలీ ఆఫీస్‌కు వెళ్లొచ్చారు శివ కార్తికేయన్. దీంతో భన్సాలీతో ఈ హీరో ఓ సినిమా చేయనున్నారనే టాక్ బాలీవుడ్‌లో ఊపందుకుంది. మరి... భన్సాలీ దర్శకత్వంలోని సినిమాలో శివ కార్తికేయన్ హీరోగా నటిస్తారా? లేక శివ కార్తికేయన్ హిందీలో నటించే తొలి సినిమాకు భన్సాలీ నిర్మాతగా ఉంటారా? అనే విషయాలపై ఓ స్పష్టత రావాల్సి ఉంది. ఇక ప్రస్తుతం రణ్‌బీర్ కపూర్, ఆలియా భట్, విక్కీ కౌశల్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న హిందీ చిత్రం 'లవ్ అండ్ వార్'తో బిజీగా ఉన్నారు సంజయ్ లీలా భన్సాలీ. ఈ సినిమా రిలీజ్ తర్వాత శివ కార్తికేయన్‌తో భన్సాలీ సినిమా గురించి ఓ స్పష్టత వచ్చే అవకాశం ఉంది.



PRINTED,PUBLISHED & OWNED BY MEKARTHI SRINIVAS, Printed at SUNDAY PRINTING PRESS, H.No. 3-4297, SARASWATHI COMPLEX,SVN COLONY GUNTUR,ANDHRA PRADESH-522006.& Published from H.No. 12-166, RAJIV NAGAR,MUSTABAD, RAJANNA SIRICILLA DISTRICT-505404 TELANAGNA,.
RNI No.TGTEL /25/A2356,Editor : MEKARTHI SRINIVAS, Cell: 9014726022.e-mail: MEKARTHI DINAPATRIKA@gmail.com